

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

బుధవారం 18-6-2025 పేజీలు: 17




## భీమిలిలో మిస్సింగ్ కేసులో మిష్టరీ హత్య..?

- వరుస ఘటన లతో భీమిలీలో అలజడి
- అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి
- ప్రియుడే హత్య చేశాడు అంటున్న బంధువులు..!!
- గత నెలలో అదృశ్యమైన వివాహిత
- ఆ రోజే భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు
- చివరకి 35 రోజుల తర్వాత మృతదేహం లభ్యం
- పోలీసుల అదుపులో నిందితుడు ?

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

అదృశ్యం కేసుల పై ప్రతి స్టేషన్ హౌస్ ఆఫీసర్లు దృష్టి సారించాలని ప్రతి క్రైం రివ్యూ లో అధికారులకు సీపీ దిశ నిర్దేశం చేసిన ఏ స్టేషన్ అధికారి పట్టించుకునే దాఖలాలు లేవు.. తాజాగా భీమిలీ ఘటన తో మరోసారి అధికారుల పని తీరు తేటతెల్లమైంది. ప్రస్తుతం నార్త్ సబ్ డివిజన్ ఉన్న భీమిలి ఇప్పుడు నేరాలకు అడ్డాగా మారుతుంది. ఇక్కడ జరగని నేరం అంటూ ఉండదు. గత కొద్దికాలంలోనే ఇక్కడ క్రైమ్ రేటు బాగా పెరిగింది. నేరాల నియంత్రణకు స్థానిక పోలీసులు ఇటువంటి చర్యలు తీసుకోవడం లేదు అనే విమర్శలు వస్తున్నాయి. విధులలో పోలీసుల నిర్లక్ష్యం, పెండింగ్ కేసులు పట్ల అలసత్వం, నేరస్తులపై మెతక వైఖరి, ఏవైనా తమ దృష్టికి వచ్చిన పట్టించుకోని వైనం, కేసులు పట్ల శ్రద్ధ చూపకుండా ఆదాయం వచ్చే కేసులను డీల్ చేయడం వంటి కారణాలవల్ల భీమిలి పోలీస్ స్టేషన్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. పోలీసులు నిర్లక్ష్యం వల్ల నేరస్తులు కూడా మరింత రెచ్చిపోతున్నారు. పోలీసులు అంటే భయం లేకుండా మరింత బరితెగించి వరుస నేరాలకు పాల్పడుతున్నారు. దోపిడీలు దొంగతనాలు, దౌర్జన్యాలు, కొట్లాటలు, భౌతిక దాడులు చివరకు హత్యలకు కూడా తెగబడుతున్నారు. పోలీసులు పలు కేసులపై సీరియస్గా దృష్టి సారించి నేరస్తులపై ఉక్కు పాదం మోపితే కొంతవరకైనా నేరాల సంఖ్య తగ్గేది. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఓ మిస్సింగ్ పెండింగ్ కేసులో అదృశ్యమైన మహిళ 35 రోజుల తర్వాత శవంగా మారి కనిపించడం పోలీసుల పనితీరును తెలియజేస్తుంది. గత మే నెలలో మృతి చెందిన మహిళ యొక్క తల్లిదండ్రులు తమ కుమార్తె మిస్సయిందని, ఫలానా వ్యక్తిపై తమకు అనుమానం ఉందని ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు దీనిని మిస్సింగ్ కేసుగా నమోదు చేసి వదిలేసారు. ఇది పెండింగ్ కేసుగా మిగిలిపోయింది. (తరువాయి 2వ పేజీలో)

యోగాంధ్రకు

## మహా సన్నాహాలు

మంత్రులు శ్రీనివాస్, అచ్చెన్నాయుడు




శ్రీకాకుళం, జూన్ 17 , మేజర్ న్యూస్: "ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యే విశాఖపట్నంలోని యోగాంధ్ర 2025 కార్యక్రమం రాష్ట్రానికి గొప్ప గౌరవం. ఎలాంటి లోపం లేకుండా దీనిని విజయవంతం చేయాలి. ప్రతి శాఖ సమన్వయంతో, సమగ్ర పర్యవేక్షణతో ముందుకు సాగాలి" అని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రావు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ఎమ్మెల్యేలు, యోగాంధ్ర ఇన్‌చార్జిలు సమావేశంలో పాల్గొన్నారు.

### ప్రపంచ రికార్డు లక్ష్యం

"ఇది సాధారణ కార్యక్రమం కాదు.. గిన్నిస్ బుక్‌లో స్థానం దక్కించే మహా కార్యక్రమం. ప్రధాని మోదీ 'యోగా'ను అంతర్జాతీయంగా గుర్తింపు పొందేలా చేసిన నేపథ్యంలో (తరువాయి 2వ పేజీలో)



## తల్లికి వందనానికి కరెంట్ షాక్

- పరుగులు తీస్తున్న తల్లిదండ్రులు
- 300 యూనిట్లు దాటితే ఆగిన తల్లికి వందనం
- గగ్గోలు పెడుతున్న జనం

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

తల్లికి వందనం...పథకానికి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు షాక్ ఇస్తున్నారు. ఈ పథకం కింద తాము కూడా అర్హులేనని విశ్వసించిన వారందరికీ తాజా నిబంధనలు అడ్డుపడుతున్నాయి. ప్రధానంగా 300 యూనిట్ల విద్యుత్ వినియోగం ఉంటే అనర్హులుగా ప్రకటిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. కానీ వార్డు సచివాలయాల్లో మాత్రం ఒకే పేరు మీదున్న ఇళ్లన్నింటి మీటర్ల విద్యుత్ వినియోగాన్ని కలిపేయడంతో కరెంట్ యూనిట్లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దీంతో ఆయా ఇళ్లకు సంబంధించి 300 యూనిట్లు దాటిపోయాయని అనర్హులుగా చేసేస్తున్నారు. ఈ విధానం కారణంగానే విశాఖ మహానగరంలో వేలాది మంది అనర్హులుగా మారి ఇప్పుడు విద్యుత్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంత మంది పిల్లలు చదువుకుంటే.. అందరికి వారి తల్లుల ఖాతాల్లో రూ.13 వేలు చొప్పున ఈ నెల 12న ప్రభుత్వం జమ చేసింది. అయితే వివిధ కారణాల వల్ల కొందరు అనర్హుల జాబి తాలో వున్నారు. ఇలాంటి వారంతా తమకు సొమ్ములు ఎందుకు రాలేదో చెప్పాలని సమీప సచివాలయాల వద్దకు వెళ్లి సంబంధిత కార్యదర్శులను ప్రశ్నిస్తున్నారు. ఈ పథకం లబ్ధి పొందాలంటే ఇంటి విద్యుత్ వినియోగం 300 యూనిట్లు మించకూడదనే నిబంధన వుంది. చాలా మంది లబ్ధిదారులు విద్యుత్ బిల్లుల కారణంగా తమకు సొమ్ములు అందలేదని తెలుసుకుని సబ్ స్టేషన్ వద్దకు వెళ్లి బిల్లులు సరిచూసుకుంటున్నారు. మూడు రోజులుగా మధురవాడ, కంచరపాలెం, విశాఖ సర్కిల్ వివిధ ప్రాంతాల్లోని విద్యుత్ ఇంజనీరింగ్ సబ్‌స్టేషన్ వద్దకు క్యూ కడుతున్నారు. రికార్డులు పరిశీలించిన అధికారులు కొందరికి బిల్లులో ఉన్న యూని ట్లకంటే తక్కువ, ఎక్కువ (తరువాయి 2వ పేజీలో)

## రెడ్ జోన్‌గా బీచ్ క్యారీడర్ ప్రాంతాలు..!

- నేవల్ కోస్ట్ నుంచి పార్క్ హోటల్ వరకు బీచ్‌లో రెడ్‌జోన్
- బీచ్‌రోడ్‌లో ట్రాఫిక్ ఆంక్షలు
- ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం
- బీచ్ ప్రాంతాల్లో డ్రోన్ల నిషేధం
- 96 గంటల పాటు రెడ్ జోన్‌గా పకటించిన సీపీ శంఖబ్రత బాగ్చీ

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)







ప్రపంచ యోగ దినోత్సవం ఈనెల 21న విశాఖలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తుంది. ఆర్కే బీచ్ ప్రధాన వేదికగా ఈ వేడుక జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా మంత్రులకు అలాగే ఎమ్మెల్యేలకు జిల్లా యంత్రాంగానికి పోలీసు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ క్రమంలోనే విశాఖపట్నం పోలీసులు పూర్తిస్థాయిలో రంగంలో దిగి గట్టి నిఘా పెట్టారు.

నేవల్ కోస్ట్ నుంచి పార్క్ హెూటల్ వరకు బీచ్ లో రెడ్‌జోన్ గా ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ సంబంధిత పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తదుపరి చేపట్టిపోయే చర్యలపై పలువురు పోలీసు అధికారులకు వివరించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో ఈ కార్యక్రమం నమోదు అయ్యే అవకాశం ఉన్న దృష్ట్యా ఈ కార్యక్రమానికి (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## రెడ్ జోన్ గా బీచ్ క్యారీడర్ ప్రాంతాలు..!

భారీ భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే బీచ్ కారిడార్ ప్రాంతాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. విశాఖ బీచ్‌రోడ్‌లో పూర్తిస్థాయిలో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈనెల 21 వరకు 5 కి.మీ. పరిధిలో డ్రోన్లపై నిషేధం విధించారు. ఈనెల 21 వరకు ఆర్కే బీచ్ రోడ్డు మూసివేతకు చర్యలు తీసుకుంటున్నారు. భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్న కార్యక్రమం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రత్యేకంగా ట్రాఫిక్ పై సిపి ఫోకస్ పెట్టారు. ట్రాఫిక్ రూట్ మ్యాప్ నుకుడా పోలీస్ అధికారులు సిద్ధం చేశారు. ప్రధాన వేదిక ఆర్కే బీచ్ తో పాటు ఇతర ప్రాంతాలలో కూడా పోలీసులు భద్రతను పెంచారు. ఈ కార్యక్రమానికి విశాఖ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి భారీ ఎత్తున ప్రజలు వచ్చే అవకాశం ఉండడంతో తీవ్ర ట్రాఫిక్ ఏర్పడే అవకాశం ఉన్న దృష్ట్యా, ట్రాఫిక్ మళ్లింపులు కూడా చేశారు. సుమారు ఐదు నుంచి 6 లక్షల మంది ప్రజలు హాజరుకానున్నట్లు తెలుస్తోంది.

## ప్రతి మహిళ లక్షాధికారి కావాలి

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్




**పార్వతీపురం, జూన్ 17, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రతి మహిళా లక్షాధికారి కావాలని, ప్రతి ఇంటి నుంచి ఒక మహిళా పారిశ్రామిక వేత్త వచ్చేలా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మెప్మా అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. వివిధ రకాల జీవనోపాధుల ద్వారా డబ్బులు సంపాదించే మార్గాలు అనేకం ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకొని మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దాలని సూచించారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మెప్మా ఆధ్వర్యంలో ఏపీఎంలు, సీఓలు, ఆర్పీలతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మహిళలకు జీవనోపాధులను కల్పించి వారి ఆదాయాన్ని రెట్టింపు చేసేలా చేస్తున్న కృషిని కలెక్టర్ ముందుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మెప్మా అధ్వర్యంలో ఉన్న స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులతో కొత్త వ్యాపార యూనిట్లను స్థాపించి, వారిని లక్షాధికారులుగా తీర్చిదిద్దాలని సూచించారు. యూనిట్ల స్థాపనలో మహిళలు లాభాలు ఆర్జించేలా ఉండాలన్నారు. అలాగే యూనిట్ల ఏర్పాటుకు అవసరమైతే శిక్షణను ఇప్పించాలని సూచించారు. కొత్త ఆలోచనలతో వ్యాపారాలను విస్తరించవచ్చని, ఆ దిశగా ఆలోచనలు చేయాలని పేర్కొన్నారు. సరుకుల కొనుగోలు, విక్రయాలలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని, అందరికీ అందుబాటులో ఉండే ధరల్లో విక్రయించడం ద్వారా, డోర్ డెలివరీ వంటి సదుపాయాలను కల్పించడం ద్వారా వ్యాపారాలను మరింత విస్తరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే మహిళా మార్టులు, మొబైల్ మార్టులు, కాఫీ షాపులు వంటి కొత్త ఆలోచనల ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాబాలు పొందవచ్చని వివరించారు. ఇప్పటికే వస్త్ర వ్యాపారాలు, తినుబండారాలు, ఫ్యాన్సీ పాపుల ద్వారా మహిళలు లాభాలను ఆర్జిస్తున్నారని, అయినప్పటికీ వీటికి భిన్నంగా అందరికి అవసరమయ్యే వ్యాపారాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు కలెక్టర్ హితవు పలికారు. అనంతరం ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై సమీక్షించిన ఆయన ప్రతి ఉద్యోగి సూర్యఘర్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సూర్య ఘర్ యూనిట్ ఏర్పాటుతో 28 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ పొందవచ్చని, ఇందుకు అవసరమైన రుణాలను బ్యాంకు మంజూరు చేయడమే కాకుండా దాదాపు 50 శాతం వరకు సబ్సిడీ కూడా ప్రభుత్వం నుంచి లభిస్తుందని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ముందుగా స్వంత ఇళ్లు కలిగిన మెప్మా ఉద్యోగులు, సిబ్బంది సూర్యఘర్ యూనిట్లను ఏర్పాటుచేసుకొని, మిగిలిన సభ్యులకు అవగాహన కల్పించి, వారు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చే మాసానికి ప్రతీ ఉద్యోగి కనీసం 100 యూనిట్లు గ్రౌండింగ్ చేయించాలని, బ్యాంకుల నుంచి సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో మెప్మా పథక సంచాలకులు జి.వి.చిట్టిరాజు, ఏపీఎంలు, సీఓలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలీ లో మిస్సింగ్ కేసులో మిస్టరీ హత్య...?

(మొదటి పేజీ తరువాయి)

35 రోజుల తర్వాత భీమిలి బీచ్ శివారు ప్రాంతాల్లో తుప్పల్లో చెట్టుకి ఆమె ఉరివేసుకొని మృతి చెందినట్లు పశువుల కాపరులు గమనించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. మొదటగా కేసు నమోదు చేసిన పోలీసులు విచారణలో సమగ్ర దర్యాప్తును గాలికి వదిలేసారు. ఇది పెండింగ్ కేసుగా మిగిలిపోయింది. ఆమె మిస్సింగ్ అయ్యి రెండో రోజున చనిపోయినట్లు తెలుస్తుంది. మృతి చెందిన కవిత యొక్క సెల్ డేటా సేకరించిన పోలీసులకు అనూహ్య విషయాలు తెలిసాయి. ఆ వివరాలే విచారణకు తోడ్పడ్డాయి.

### అసలేం జరిగిందంటే..?

భీమిలి మండలం కృష్ణా కాలనీకి పొడుగు వరలక్ష్మి(40) అనే మహిళ తన కుమార్తె కనిపించలేదని గత మే నెలలో భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన భర్త శ్రీను జివిఎంసి పైపులను సెక్షన్ లో పని చేస్తూ ఉంటాడని తన కుమార్తె కవితను బంగారు పైడ్రాజుకి ఇచ్చి 9 సంవత్సరాల క్రితం పెళ్లి చేయడం జరిగిందని, వారిద్దరికీ తొమ్మిది సంవత్సరాల సమీరా, ఆరు సంవత్సరాల వర్షిత అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారని వెల్లడించింది. గత ఐదు నెలల క్రితం కవిత ప్రవర్తనలో మార్పు వచ్చిందని గ్రహించి తాను తన భర్త అలాగే కవిత భర్త ఆమెను మందులించడం జరిగిందని పేర్కొంది. అలాగే ఇటీవల కవిత ఆమె పిల్లలు కనిపించలేదని భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. భీమిలి పోలీసులు వారిని వెతికించి తమకు అప్పగించడం జరిగిందన్నారు. అప్పటినుంచి కవితని ఆమె పిల్లలను తమ ఇంట్లోనే పెట్టుకున్నట్లు తల్లి వరలక్ష్మి పేర్కొంది. గత నెల పదో తేదీన గవర్నమెంట్ వారు రేషన్ బియ్యం ఇస్తున్నారని ఇంట్లో చెప్పి బయటకు వెళ్ళింది. అప్పటినుంచి ఆమె తిరిగి రాలేదని, భీమిలికి చెందిన బొడ్డు రాజు అనే వ్యక్తిపై తమకు అనుమానం ఉన్నట్లు తల్లి వరలక్ష్మి భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేయడమైనది. దీంతో పోలీసులు ఈ కేసును మిస్సింగ్ కేసుగా నమోదు చేయడం జరిగింది. అప్పుడే పోలీసులు ఈ కేసును సీరియస్ గా తీసుకొని సమగ్ర విచారణ జరిపి ఉంటే ఆమె ప్రాణాలతో బ్రతికి ఉండేది.

### పోలీసుల నిర్లక్ష్యం..

గత నెలలో ఇచ్చిన ఫిర్యాదును మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన భీమిలి పోలీసులు ఆరోజే ఈ కేసును సీరియస్గా తీసుకొని సమగ్ర విచారణ జరిపి ఉంటే కవిత అన్న మహిళ ప్రాణాలతో బతికి ఉండేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. అయితే పోలీసు విచారణలో భీమిలికి చెందిన బొడ్డు రాజు అనే వ్యక్తితో కవితకు రెండేళ్ల నుంచి అక్రమ సంబంధం ఉన్నట్లు తెలిసింది.

ప్రియుడే కవితను హత్య చేసుకుంటారని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. పోలీసులు కూడా ఆ దిశగా తమ విచారణ చేపట్టారు. ప్రస్తుతం నిందితుడిగా అనుమానిస్తున్న బొడ్డు రాజు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

(మొదటి పేజీ తరువాయి)

## యోగాంధ్రకు మహా సన్నాహాలు

, ఆయన అగ్ర నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో యోగా ఉత్సవం జరగడం గర్వకారణం. సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా కేంద్రాన్ని అభ్యర్థించి ఈ అవకాశాన్ని తెచ్చారు. దీనిని దిగ్విజయం చేయడమే లక్ష్యంగా పని చేయాలి" అని మంత్రులు వ్యాఖ్యానించారు. జిల్లా నుంచే 20 వేల మంది విశాఖ కార్యక్రమానికి వెళతారని కలెక్టర్ తెలిపారు. 150 ఆర్టీసీ, 400 ప్రైవేట్ బస్సులు ఇందుకోసం ఏర్పాటు చేశామన్నారు. వీరిలో 15 వేల మంది సామాన్య ప్రజలు కాగా, మిగతా 5 వేల మంది ఇంటర్ ఆపై చదువుతున్న విద్యార్థులు ఉంటారన్నారు. భీమిలి స్పాట్ జిల్లాకు కేటాయించగా, అక్కడే వేదిక వద్ద అల్పాహారం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తిరుగు ప్రయాణంలో ప్యాకేజ్డ్ భోజనం అందజేయాలని మంత్రులు ఈ సందర్భంగా సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, మరుగుదొడ్ల ఏర్పాటు విషయంలో ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. 9 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేశామని, పైడి భీమవరం దాటి జిల్లాలోని ప్రజలకు దాబాలు, పెట్రోల్ బంకులు, నేషనల్ హైవే టాయిలెట్ల వద్ద శుభ్రమైన వసతులు కల్పించనున్నట్టు వివరించారు. జిల్లాలో వివిధ శాఖల భాగస్వామ్యంతో, ఆయుష్ శాఖ పర్యవేక్షణలో యోగా పై ఇప్పటికే ప్రత్యేక శిక్షణలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 21న నిర్వహించనున్న యోగాంధ్ర 2025 కోసం జిల్లాలో 6,500 వేదికలు గుర్తించగా, అందులో 3,500 పాఠశాలలు ఉన్నాయన్నారు. జిల్లాలో కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే 9.5 లక్షల మంది రిజిస్ట్రేషన్ పూర్తయ్యింది. రెండు లక్షల మందికి పైగా విద్యార్థులు ఈనెల 21న కార్యక్రమంలో పాల్గొంటారని.. మొత్తం 10 లక్షల మందిని కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలన్నదే లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి, గొండు శంకర్, నడుకుదిటి ఈశ్వరరావు, పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజా, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే నారాయణరెడ్డి, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, పలు శాఖలు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనానికి కరెంట్ షాక్

వినియోగించినట్లు గుర్తించారు.

### సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు...!

భూమి లేకున్నా ఉన్నట్లు చూపించడం, ఇంటిల్లిపాది సపరేటు రేషన్ కార్డులున్నా, హౌస్‌హెూల్డ్ పద్ధతిలో కలిసి ఉన్నట్లు చూపడంతో చాలా మంది అర్హులు అనర్హులుగా మిగిలిపోయారు. వారంతా సచివాలయాల వద్దకు క్యూ కట్టి తమనెం దుకు అనర్హులుగా మిగిల్చారని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. సోమవారం విశాఖ నగరంలోని పలు సచివాలయాలకు బాధితులు క్యూకట్టారు. అక్కడ సిబ్బంది లేకపోవడంతో సమాధానం చెప్పేవారు కరువవడంతో ఆగ్రహించారు. బ్యాంకుల ఖాతాలో పడ్డాయేమోనని అక్కడకు వెళ్లడంతో రద్దీగా కనబడ్డాయి. బాధితులు వార్డుల్లో ప్రజా ప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు. విశాఖలో చాలా మంది చిన్న చిన్న ఇళ్లను వదిలేసి అద్దెకు మరో ఇళ్లకు మారారు. అయితే ఇప్పుడు ఆ పాత ఇల్లు..ఇప్పుడు అద్దెకుంటున్న కొత్త ఇల్లు కరెంట్ బిల్లు కూడా కలపి 300 యూనిట్లు దాటేస్తుంది. దీంతో అనర్హుల జాబితా పెరిగిపోయింది.

### చిరు ఉద్యోగులకు ఝలక్...!

విశాఖలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా తల్లికి వందనం షాక్ ఇచ్చింది. ఉద్యోగం ఉందంటూ తల్లికి వందనానికి దూరం చేశారని అధికారులపై కారాలు మిరియాలు నూరుతున్నారు. ఎన్నికల్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ పథకం వర్తిస్తుందంటూ ఊదరగొట్టిన కూటమి నేతలు ఇప్పుడు గుట్టుచప్పుడు కాకుండా ఉండడంతో బాధితులు మండిపడుతున్నారు. ఏరికోరి తెచ్చుకున్నందుకు మంచి ఉపకారమే చేస్తున్నారని పెదవి విరుస్తున్నారు. జీవీఎంసీలో పని చేసే చిరుద్యోగులు, వుడా పార్కుల్లో పని చేసే వారిని సైతం ఉద్యోగులుగా జమ కట్టి ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా చేయడాన్ని అంతా తప్పుబడుతున్నారు. 10 నుంచి 15 వేల జీతం వచ్చే ఆ చిరుద్యోగులపై ప్రభుత్వానికి అంత కక్ష ఎందుకని ప్రశ్నిస్తున్నారు. ప్రైవేట్ కంపెనీల్లో ప్రాజెక్టు మేనేజర్లుగా రూ. లక్షలు తీసుకుంటున్న వారికి మాత్రం ప్రభుత్వ పథకాలను అన్నింటిని వర్తించేలా వార్డు కార్యదర్శులు ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు అందిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు.

## బట్టల దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

**చీపురుపల్లి జూన్ 17 మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న భారీ వాణిజ్య సముదాయంలో వున్న న్యూ లుక్ బట్టల దుకాణంలో మంగళవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగింది. షాపు యజమాని కె జగదీష్ ఇచ్చిన వివరాలు ప్రకారం రాత్రి దుకాణం మూసివేసి వేయిపోయామని, ప్రమాదంలో సుమారు రూ.30 లక్షల విలువ చేసే రెడీమేడ్ వస్త్రాలతో పాటు, ఫర్నిచర్, ఏసీలు అగ్నికి కాలిపోయాయి తెలిపాడు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే అగ్నిమాపక ఎస్సై సాంబమూర్తి, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసినప్పటికి షాపులో ఉన్న మొత్తం వస్త్రాలన్నీ అగ్నికి ఆహుతి కావడంతో సమీపంలో గల మరికొన్ని షాపులకు మంటలు చెలరేకుండా అగ్నిమాపక సిబ్బంది




మంటలను అదుపు చేశారు. అగ్నిమాపక అధికారులు అంచనా మేరకు సుమారు రూ.9 లక్షల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని తెలిపారు. అయితే ఇంత భారీ వాణిజ్య సముదాయంలో వున్న దుకాణంలో అగ్నిమాపక భద్రత చర్యలు ఈమేరకు పాటించారో అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది.




## విద్యాభివృద్ధికి ఎంతో మేలు తల్లికి వందనం

### ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



**దేవరాపల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్:** విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అందించే తల్లికి వందనం విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంతో మేలు చేస్తోందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండల కేంద్రమైన దేవరాపల్లిలోని గవిరెడ్డి కుమారి, రమణ దంపతులకు చెందిన ముగ్గురు పిల్లలు చదువుతుండడంతో రిషిత(8 వ తరగతి ), లతిక ( ఆరవ తరగతి), యశ్వంత్ నాయుడు ( మూడవ తరగతి ) వీరికి తల్లికి వందనం పథకం ద్వారా ముగ్గురు పిల్లలకు ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున ముగ్గురు పిల్లలకు 39 వేల రూపాయలు వారి ఖాతాలో జమ అయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందిస్తూ ప్రభుత్వం అందించే తల్లికి వందనం పథకాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు మరింత ఉన్నత విద్యను అభ్యసించాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆకాంక్షించారు.

## ప్రభుత్వ రికార్డులు సవరించి సాగులో ఉన్న రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వాలి



**రావికమతం, జూన్ 17, మేజర్‌న్యూస్:** నాలుగు తరాలుగా సాగు చేస్తున్న రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పి వి ఎస్ ఎన్ రాజు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు ఆధ్వర్యంలో బాధిత రైతులు మంగళవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కు వినతిపత్రం అందజేశారు. మండలంలో కొత్తకోట గ్రామానికి చెందిన సుమారు వందమంది రైతులు దొండపూడి రెవెన్యూ పరిధిలో దాసరి వారి కల్లాలుగా పిలవబడే సర్వేనెంబర్ 43 నుంచి 50 వరకు 62 ఎకరాల 32 సెంట్లు, సర్వేనెంబర్ 50లో 5 ఎకరాల 3 మూడు సెంట్లు భూములను నాలుగు తరాల నుంచి సాగు చేస్తున్నారు. అయితే ఈ భూములు ప్రభుత్వ రికార్డులో గయాళ్లు గా నమోదు కావడంతో సాగులో ఉన్న రైతులు పట్టాదారు పాసుపుస్తకాలుకు నోచుకోలేదు. గత ప్రభుత్వ హయాంలో ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించగా తాను కోర్టు తలుపులు తట్టడంతో సాగులో ఉన్న రైతులకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చిందని పీవీఎస్ఎన్ రాజు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అయినప్పటికీ నేటికీ ఈ రైతులకు పాస్ పుస్తకాలు మంజూరు కాలేదని వివరించారు. ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి రైతులకు జురాయితి హక్కులతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలని పి వి ఎస్ ఎన్ రాజు, బత్తుల తాతయ్య బాబు జిల్లా కలెక్టర్ ను కోరారు.

## యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### అధికారులతో సమావేశమైన ప్రజాప్రతినిధులు




**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 17, మేజర్‌న్యూస్:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో శనివారం జరుగు కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా నుంచి ప్రజలను తరలించు సందర్భంగా అందుకు చేయవలసిన ఏర్పాట్లపై అధికారులతో మంగళవారం సాయంత్రం అనకాపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు , రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత , రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ , ఎస్పీ తూహిన్ సిన్హా లు. ఈ సమావేశంలో పలువురు శాసనసభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**దేవరాపల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్:** మండల మండల కేంద్రం దేవరాపల్లి కి చెందిన ఇద్దరు అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ముట్టిరెడ్డి సన్యాసిరావు కు రూ. 36, 608 లు, అస్సాం సుబ్బారావుకు రూ 50,708 లు చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, జనసేన పార్టీ అధ్యక్షుడు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, కార్యదర్శి దొగ్గ దేవుడి నాయుడు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాజీ కార్యదర్శి శరఖాన నారాయణ, రెడ్డి బలరాం, సిరికి సన్యాసినాయుడు, గుల్లుపల్లి అర్జున, స్కూల్ కమిటీ చైర్మన్ వంజంగి సూర్యనారాయణ, జ్వాల, ఎంఈఓ ఉషారాణి, చల్లా నానాజీ, చల్లా తాతయ్యలు, బంధం అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## బీసీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

**పరవాడ, జూన్ 17, మేజర్‌న్యూస్:** గ్రామం అభివృద్ధికి గ్రామంలో ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ కన్నూర్ వెంకటరమణా దేవి అన్నారు .మంగళవారం తానాం గ్రామం లో గ్రామ పంచాయతీ సాధారణ నిధులతో బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, మాజీ



జెడ్పిటిసి పైల జగన్నాధరావు ఉప సర్పంచ్ వర్రీ మంగ లక్ష్మి, వార్డ్ సభ్యులు రొంగల లక్ష్మీ దేవి,గోరుపూటి రాజు ,సన్యాసి నాయుడు,గోరుపూటి సతీష్,వర్రీ వెంకటరమణ మరియు వర్రీ వసంతరావు,రొంగల అప్పారావు,గోరుపూటి సోమునాయుడు (తాపీ మేస్త్రిల సంఘం కార్యదర్శ),కూండ్రపు కృష్ణ (తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షులు) తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం విమానాశ్రయం పనులను పరిశీలించిన అనకాపల్లి ఎం.పీ,యలమంచిలి ఎమ్మెల్యే



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 17 ,మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులు మంగళవారం ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ తో కలిసి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సి.ఎం రమేష్ పనుల ప్రగతిని స్వయంగా జిఎంఆర్ యాజమాన్యం ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. 2026 జూన్ నాటికి మొదటి దశ పనులు పూర్తి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 17, మేజర్‌న్యూస్:** మండలంలో గల వెంకు పాలెం గ్రామంలో, వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం ను వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా పతి మండలంలో రైతు సేవా కేంద్రం ద్వారా వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, మన అనకాపల్లి మండలంలో రైతులకు కావలసిన వరి విత్తనాలు పతి రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని ఆర్జెల్లు RGL-2537,BPT-5204 సాంబ మసూరు,MTU-1224,MTU-1262 ఒంటి మంచి రకాల సిద్ధంగా ఉన్నాయని కావలసిన రైతులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఎరువులు,పురుగు మందులు వంటివి రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. ఆధ్వర్యంలో వెంకుపాలెం, సీతానగరం, సుందర య్య పేట గ్రామాల రైతులకు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చేతుల మీద గా వరి విత్తనాలు పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామ పెద్దలు, గ్రామ రైతులు, గ్రామ యువకులు మాట్లాడుతూ వెంకుపాలెం, సీతానగరం, మరియు కుంచంగి గ్రామాలలో ఎదురుగెడ్డ లో తుప్పలు, మట్టి, కూరుకుపోయి ఉన్నాయని వీటిని వర్షాలు ప్రారంభం అవ్వకముందే ఇక తుప్పల్ని వాటిని శుభ్రపరచాలని ఎమ్మెల్యే కొణతాల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కొణతాల అధికారులు నాయకులతో కలిసి వెదుర్లగెడ్డ ను సందర్శించారు. గడ్డలో తుప్పలను సాధ్యమైనంత తొందరలో తీయించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు చదర నాగేశ్వర రావు, తుమ్మపాల మాజీ సర్పంచ్ కర్రి బాబి , మాజీ జడ్పిటిసి భర్త్ బాబు , సీతానగరం, వెంకుపాలెం ,సుందరి పేట, కూటమి నాయకులు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం. రామారావు మరియు మండల వ్యవసాయ అధికారి(ఎంఏఓ) పి. రంగాచారి , వెంకుపాలెం, బుద్ధ చిరంజీవి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ నాయకులు గ్రామ పెద్దలు, గ్రామ రైతులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.

## యోగా దినోత్సవంలో పాల్గొననున్న 247 మంది విద్యార్థులు



**బాడంగి, జూన్ 17, మేజర్ న్యూస్:** ఈ నెల 21వ తేదీన భీమిలిలో నిర్వహించనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనడానికి బాడంగి మండలంనుంచి 247 మంది విద్యార్థులను ఎంపిక చేసి పంపించనున్నట్లు ఎంపీడీవో ఎస్. రామకృష్ణ తెలిపారు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన ప్రిన్సిపాల్‌లు మరియు హాస్టల్ వార్డెన్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, కార్యక్రమ వేదిక వద్ద విద్యార్థుల అభిరక్షణ, ప్రయాణ సదుపాయాలు, భోజన ఏర్పాట్లు తదితర అంశాలపై పలు సూచనలు, మార్గనిర్దేశాలు ఆయన ఇచ్చారు.విద్యార్థులు యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకునేలా ఈ దినోత్సవాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమం ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణలో జరగనుంది అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అడ్మిన్ ఆఫీసర్ శ్రీలత, కేజీబీవీ ప్రిన్సిపాల్ జి హరిత, గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ జి హరిప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్సీ మరియు బిసి హెచ్ డబ్ల్యు ఓ దాసు తదితరులు పాల్గొన్నారు

## తల్లికి వందనం పథకంతో తల్లితండ్రుల్లో ఆనందం: ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి జూన్ 17: మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లి కి వందనం పథకం తో ఆయా కుటుంబాలు ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు(బేబినాయన) తెలిపారు.బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకాన్ని కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తున్నామని, సాంకేతిక లోపం వలన ఎవరైనా లబ్ధిదారులకు ఈ పథకం డబ్బు అకౌంట్లో పడకపోతే వారికి రివ్యూ జరిపి తప్పకుండా పథకం డబ్బు అందేలా చూస్తామని తెలిపారు. ప్రపంచ స్థాయిలో పేరు పొందిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని బ్రస్టు పట్టించిన ఘనత వైసీపీ కే చెందుతుందని ఎద్దేవా చేశారు.అలాంటి పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టే భాద్యత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడులి తీసుకున్నారని తెలిపారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుండటంతో ఓర్వలేని ప్రతిపక్ష వైసీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వారి హయాములో అమ్మఒడి డబ్బులు మాయం చేసినట్లు అందరూ అలానే చేస్తారనుకోవడం అవివేకమని అన్నారు. కూటమి పాలనలో గౌరవ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ పరిపాలన పారదర్శకంగా ఉంటుందని, వైసీపీ వారు చేసిన ఆరోపణలు నిరూపించని యెడల చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పోస్టాఫీసు ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు చెల్లింపులు



**నెల్లిమర్ల, జూన్ 16, మేజర్ న్యూస్:** పోస్టాఫీసు ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు చెల్లింపులు చేస్తున్నట్లు పోస్టల్ శాఖ విజయ నగరం డివిజన్ సూపరిండెంట్ కె శ్రీనివాసరావు చెప్పారు. నెల్లిమర్ల సబ్ పోస్టాఫీసులో చెల్లింపులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇండియన్ పోస్టు పేమెంట్ బ్యాంకు ఎన్ పిసిఐ లింక్ చేసుకున్న వారికి తల్లికి వందనం పథకం చెల్లింపులు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పోస్టు మాస్టర్ ఎర్రయ్య పాల్గొన్నారు.




## విచారణకు రహస్యంగా వచ్చి గ్రామస్తులను కలవకుండానే వెళ్లిపోయిన అధికారి



**పూసపాటిరేగ, జూన్ 17, మేజర్ న్యూస్:** వాస్తు పేరుతో తప్పుడు ఫిర్యాదులు చేసిన ప్రభుత్వ ఆట కట్టించేందుకు కొవ్వాడ పంచాయతీకి చెందిన వారంతా విచారణ అధికారి ముందు వాస్తవాలను నిర్ధారించేందుకు రుద్ర భూమి వద్దకు చేరుకొనగా విచారణ అధికారి నాగభూషణం తోబూచులాడుతూ గోప్యత ప్రదర్శించడంపై గ్రామస్తులకు ఆగ్రహాన్ని తెప్పించింది. గత రెండు నెలల కిందట కొవ్వాడ గ్రామంలో ఉన్న బీసీ కులాలకు చెందిన రుద్ర భూమిలో పార్ధవదేహాలను కాల్చే పార్ధవదేహాలను వాస్తుకు విరుద్ధంగా ఉన్నాయని గ్రామంలో అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని సర్పంచ్ ప్రమేయం లేకుండా గ్రామస్తులే కూల్చివేశారు. దీన్ని గ్రామానికి చెందిన ఒకరిద్దరూ అనుమతులు లేకుండా కూల్చివేసారంటూ అధికారులకు ఫిర్యాదు చేశారు . దీనితో ఫిర్యాదు మేరకు విచారణ అధికారిగా ఇన్చార్జ్ ఈవోపీఆర్డిగా నాగభూషణం నియమించడంతో రుద్రభూమి సమీపంలో గ్రామస్తులతో విచారణ జరగాల్సి ఉంది. విచారణకు ఈవోపీఆర్డి 10 గంటలకే రుద్ర భూమి వద్దకు వస్తారని తెలిసి పంచాయతీకి చెందిన గ్రామ పెద్దలు వార్డు సభ్యులు, చెరువు ఆయకట్టు దారుల సభ్యులు, అన్యకులస్తుల సంఘాలకు చెందినవారు చేరుకున్నారు. కానీ పంచాయతీ చెందిన వారు ఎవరు లేని సమయంలో రహస్యంగా ఉదయమే వచ్చి వెళ్లిపోయిన విచారణ అధికారి నాగభూషణంపై పంచాయతీకి చెందిన వారంతా ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమక్షంలో విచారణ నిర్వహించాల్సి ఉండగా గోప్యంగా వచ్చి వెళ్లిపోవడం ఏమిటంటే మండిపడుతున్నారు. పంచాయతీ కేంద్రమైన కొవ్వాడలో గ్రామస్తుల సమక్షంలో బహిరంగంగా విచారణ జరపకపోతే పిఓపిఆర్డి నాగభూషణం కూడా బాధ్యుడే అవుతారు అంటూ వందలాదిమందిగా తరలివచ్చిన గ్రామస్తులు అసహనాన్ని వ్యక్తం చేశారు. పిఓపిఆర్డి నాగభూషణం ప్రజాక్షేత్రం ముందుకు రావాలంటూ ఫోన్లో చేసినప్పటికీ స్విచ్ ఆఫ్ చేయడంపై ఈవో పి ఆర్ డి తీరును తప్పు పడుతున్నారు. గ్రామంలో విచారణ నిగ్గు తేల్చిన ఈవోపీఆర్టీపై కూడా అవసరమైతే కలెక్టర్కు ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధంగా ఉన్నామంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూనే చేసేదిలేక అసహనంతో తమ ఇళ్లకు. వెను తిరగాల్సి వచ్చింది. రుద్ర భూమి వద్దకు చేరుకున్న వారిలో సర్పంచ్ కోట్ల రోగతో పాటు ఉపసర్పంచ్ బడి నరసయ్య, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, తెదేపా నాయకులు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

### టెన్త్, ఇంటర్ ఓపెన్ పరీక్షల

## దరఖాస్తులకు ఆహ్వానం



**చీపురుపల్లి జూన్ 17 మేజర్ న్యూస్:** రాష్ట్ర సార్వత్రిక విద్యాపీఠం ద్వారా నిర్వ హిస్తున్న ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పరీక్షల కోసం దర ఖాస్తులకు ఆహ్వానిస్తున్నామని స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఉమామహేశ్వరి మంగళవారం విలేకరులకు తెలిపారు. టెన్త్, ఇంటర్ కు సంబంధించి అర్హులైన వారంతా ఈనెల 27 లోపు పాఠశాలలో పిఈటి కాపరోతు మురళీధర్ ను సంప్రదించి ప్రవేశ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు త్వరితగతిన సంప్రదించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్యాట్యూటీ చెల్లింపులు చేయని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



**నెల్లిమర్ల, జూన్ 16, మేజర్ న్యూస్:** కార్మికులకు గ్యాట్యూటీ చెల్లింపులు చేయని నెల్లిమర్ల జూట్ మిల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బిజెపి నెల్లిమర్ల మండల అధ్యక్షుడు మైపాడ ప్రసాద్ కోరారు. ఈమేరకు భోగాపురం మండలం ముంజేరు జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే లోకం నాగమాధవికి మంగళవారం మైపాడ వినతిపత్రం అందించారు. నెల్లిమర్ల జూట్ మిల్ లో పనిచేసి రిటైర్డు అయిన 13 మందికి తక్షణ గ్యాట్యూటీ చెల్లింపులు చేయాలని ఎడాదిన్నర కిందటే లేబరు కోర్టు తీర్పు ఇచ్చినా యాజమాన్యం చెల్లింపులు చేయకుండా తాత్సారం చేస్తోందని చెప్పారు. దీనిపై కార్మికులు రెండు సార్లు కలెక్టర్ గ్రీవెన్స్ కి వెళ్లినా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. మండల మేజిస్ట్రేట్ తహాశీల్దార్ లేబరు కోర్టు ఆదేశాలు పాటించని మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం లేదని చెప్పారు. ఎమ్మెల్యే చొరవ తీసుకుని యాజమాన్య ప్రతినిధులపై కార్మికులకు గ్యాట్యూటీ చెల్లింపులు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేబరు కోర్టు ఆదేశాలను భేఖాతరు చేస్తున్న యాజమాన్యంపై తహాశీల్దార్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## నిరుపేద కుటుంబానికి కోట్ల ఆర్థిక సాయం



**పూసపాటిరేగ, జూన్ 17, మేజర్ న్యూస్:** మండలంలోని కొవ్వాడ పంచాయతీలో నిలువునా నీడలేని ఓ నిరుపేద కుటుంబానికి ఉదారత చూపి సర్పంచు కోట్ల రఘు రూ.35వేల నగదు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ముక్క తోటమ్మ నిలువనా నీడ లేకపోవడంతో తనకున్న చిన్నపాటి స్థలంలో గృహాన్ని నిర్మించుకునేందుకు ఆ కుటుంబం స్థానిక సర్పంచ్ కోట్ల రఘును ఆశ్రయించారు. దీంతో స్పందించిన రఘు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలన్న ఉద్దేశంతో గ్రామస్తుల సమక్షంలో ఆ నిరుపేద ఆవాసానికి సర్పంచ్ రఘు వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ యజమాని గ్రీన్ అంబాసిడర్ కూడా ఆరు నెలల కిందటే చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్న ఆ కుటుంబాన్ని ఆదుకుంటానంటూ సర్పంచు రఘు భరోసా ఇచ్చారు. అందులో భాగంగా వేల నగదును అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణ హోమాన్ని ఆపాలని సిఐటీయు పిలుపు




**బొబ్బిలి జూన్ 17: మేజర్ న్యూస్:** పాలస్తీనా మహిళలు, చిన్నపిల్లలపై ఇజ్రాయిల్ ఊచ కోత కోయడన్ని ప్రజలందరూ తీవ్రంగా ఖండించాలని సిఐటి యు జిల్లా అధ్యక్షులు పి. శంక ర్రావు అన్నారు. మతోన్మాదులు, జాతి దురాహంకారులుకు ఓట్లు వేసి గెలిపిస్తే ప్రపంచం లో ప్రజలు ఎంత తీవ్రంగా నష్టపోతారో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నేతన్యహు భారత ప్రధాని నరేంద్ర మోడీని చూస్తే తెలుస్తుందని అన్నారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ వెంటనే కాల్పులు విరమణ జరపాలని అంతర్జాతీయ సమితిలో తీర్మానం పెడితే భారత్ ఆ ఓటింగ్ లో పాల్గొకపోవడం దుర్మార్గమని అన్నారు. మన అలీనా విదేశాంగ విధానాన్ని మోడీ ప్రభుత్వం సర్వనాశనం చేసింద ని అన్నారు. ఇజ్రాయిల్ పాలసీనపై యుద్ధం చేస్తూనే ఇరాన్ పై యుద్ధం ప్రకటించి పశ్చిమాసియా ప్రాంతాన్ని యుద్ధభూమిగా మారుస్తుందని అన్నారు. ఇజ్రాయిల్ చేస్తున్న ఈ దుర్మార్గం వల్ల భారతదేశం లో ప్రజలకు తీవ్రంగా నష్టం జరుగుతుందని అన్ని రకాల ధరలు తీవ్రంగా పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారతీయులు చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ 90 లక్షల మంది పైగా పశ్చిమాసియాలో ఉన్నారు. వీళ్ళ పరిస్థితి ఈ యుద్ధం వల్ల దారుణంగా ఉంటుందని అన్నారు. భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ కు కొమ్ము కాయడం మానేసి పశ్చిమాసియాలో శాంతి కోసం ప్రయత్నం చేయాలని నిరసన లో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు జి. గౌరేష్ రామారావు, సాంబ కార్మికులు పాల్గొన్నారు.




## ఆధారాలు లేని, ఆరోపణలు చేయటం సరికాదు

### శాసనసభ్యులు గొండు.శంకర్



**శ్రీకాకుళం, జూన్ 17, మేజర్‌న్యూస్:** మాటతప్పని, మడమతిప్పని జగన్ మోహన్ రెడ్డి మాయమాటలకి రాష్ట్ర ప్రజలు లొంగిపోలేదని, తమ ఓట్లతో సరైన సమాధానం చెప్పినా, ఆయన తీరు మారకపోవడం బాధాకరమని, శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. స్థానిక విశాఖ కోలనీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి తల్లి సంతోషంగా ఉండేలా తల్లికి "వందనం" అమలు చేస్తున్న నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలని, ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే అంతమందికి తల్లికి వందనం కింద రూ.15 వేలు ఇస్తుంటే, వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేయటం సరికాదని, ఆధారాలు లేని ఆరోపణలు చేయడమే వైసీపీ నేతల పనన్నారు. కనీసం తల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్, నేడు తల్లికి వందనం గురించి మాట్లాడడం సిగ్గుచేటని, వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారంటే, రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా లేక తాడేపల్లి ప్యాలెస్ కు చేరాయ అని ఎద్దేవాచేశారు. జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే, కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుందని గుర్తుచేశారు. ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బాబు నిలబెట్టుకున్నారని, ప్రతి విద్యార్థికి తల్లికి వందనం వర్తింపు అవ్వాలని నారా లోకేష్ కృషి చేస్తుంటే, వైసిపి అసత్యప్రచారాలను చెయ్యటం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థుల తల్లుల ముఖాలు చిరునవ్వుతో వెలుగుతుంటే, వారి కళ్ళల్లో ఆనందం చూసి ఓర్వలేకే ఈ తప్పుడు వార్తలు ప్రచారం చేస్తుందన్నారు. పిల్లల స్కూలు ఫీజు కోసం అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం అండగా నిలుస్తుంటే, వైసిపి చేస్తున్న కూతలు, రాతలు హాస్యాస్పదంగా ఉన్నాయని, కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం గుర్తుకురావటం లేదేమోనన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని, పాఠశాలలు తెరిచేలోగా పథకం అమలు చేశారని, 1వ తరగతిలోనూ, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లోనూ చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం అమలు చేసేలా చర్యలు తీసుకుంటుందన్నారు. తల్లి లేని పిల్లలకు... వారి తండ్రికి కానీ, లేదంటే సంరక్షుల ఖాతాలో కానీ డబ్బులు జమ చేస్తామని, అనాథలైన పిల్లలకు జిల్లా కలెక్టర్ నిర్ధారించిన తర్వాత పథకం వర్తింపచేస్తామన్నారు. ఒక బిడ్డ ఉన్నా... నలుగురు ఉన్నా... అందరికీ తల్లికి వందనం ఇస్తున్నామని, "కేజి నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తాను.. ఎంతవరకు చదవుకుంటే అంతవరకు చదివిస్తాను.. మేనమామగా చెబుతున్నాను" అని మాయ మాటలు చెప్పి బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు చందిన 12 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసింది ఎవరని ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ లేని విదంగా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అదికంగా ఖర్చు చేస్తుందని, ఒక వైపు అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. మోసపూరిత జగన్ తీరు మార్చుకోకుంటే, రానున్న ఎన్నికల్లో ఒక్క సీటు కూడా పొందలేరని, ఇప్పటికే బెంగళూర్ కు మకాం మార్చారని, ఇక అక్కడే పరిమితమవ్వాల్సి ఉంటుందన్నారు. అలాగే ఈ నెల 21న విశాఖపట్నంలో జరగనున్న భారీ స్థాయి యోగాంధ్ర కార్యక్రమానికి జిల్లావాసులు, నియోజకవర్గ ప్రజలు, యోగా గురువులు, సాధకులు, పెద్ద సంఖ్యలో హాజరై, యోగాంధ్రాను విజయవంతం చెయ్యాలని, నియోజకవర్గం నుండి 5 వేల మంది కార్యక్రమానికి బయలుదేరాలని గొండు.శంకర్ పిలుపునిచ్చారు.

## "యోగా" ప్రతిఒక్కరి జీవితంలో భాగం కావాలనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం



**శ్రీకాకుళం, జూన్ 17, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 21న విశాఖపట్నంలో నిర్వహించనున్న 'యోగాంధ్ర' కార్యక్రమంపై గొండు శంకర్ స్థానిక విశాఖకోలనీ పార్టీ కార్యాలయంలో జిల్లా అధికారులు, టీడీపీ నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి అధికార బృందాలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని, యోగాను భావితరాలకు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా డేలో పాల్గొంటారని, విశాఖలో పర్యటించిన సీఎం చంద్రబాబు యోగాంధ్ర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష చేశారన్నారు. ఈ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొంటున్నారని, మన నియోజకవర్గాల నుండి జనసమీకరణ ఏర్పాట్లు పై స్పష్టత కోసం కార్యక్రమం జరిగిందన్నారు. అనంతరం యోగాంధ్ర వేడుకలలో భాగముగా విచ్చేసిన కృష్ణ జిల్లా, పామూరు నియోజకవర్గ నాయకులు వర్ల. కుమార్ రాజా, శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలందరి అభిమానం సొంతం చేసుకొని, అందరివాడుగా, అందరి మన్ననలు పొందుతున్న శాసన సభ్యులు గొండు.శంకర్ కు ప్రత్యేక అభినందనాలన్నారు. దేశ ప్రధాని పిలుపుమేరకు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు యోగాంధ్ర విజయోత్సవాలను, విజయవంతం చెయ్యటానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని, వారి ఆశయాలకు అనుగుణంగా మనమంతా కలసి, నియోజకవర్గం నుండి అధిక జన సమీకరణతో పాల్గొని యోగాంధ్రాను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండలస్థాయి, గ్రామస్థాయి టీడీపీ అధికార బృందం, కార్యకర్తలు, అభిమానులు, డివిజన్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## మస్టర్ల మాయాజాలం

### - పనికి రాకుండానే మస్టర్లలో నమోదు - భార్యాభర్తలకు వేరువేరు జాబ్ కార్డులు - నిబంధనలకు విరుద్ధంగా బినామీ వ్యక్తితో దండు గోపాలపురంలో ఉపాధి పనులు



**సంతబొమ్మాలి, జూన్ 17, మేజర్‌న్యూస్:** మండలంలో దండుగోపాలపురంలో బినామీ వ్యక్తితో నిబంధనలకు విరుద్ధంగా ఉపాధి పనులు జరిగాయి. దీంతో మాస్టర్లో మాయాజాలం జరిగి పనికి రాని వాళ్ల పేర్లు నమోదు చేసి ఒక్కొక్కరే అకౌంట్లో వేల రూపాయలను జమ చేసి కాజేసిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలో దండుగోపాలపురంలో 15 ఏళ్లుగా ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన వరదరాజులను రాజకీయ కక్షతో తొలగించి అధికార పార్టీ తనకు అనుకూలమైన వడ్డీతాంద్ర. నారాయణ అనే వ్యక్తితో నిబంధనలకు విరుద్ధంగా ఉపాధి పనులను చేయించారు. ఇష్టారాజ్యంగా ఉపాధి పనులను చేపట్టి పనికి రానటువంటి సుమారు 30 మంది పేర్లను మాస్టర్లలో నమోదు చేసి ఒక్కొక్కరు అకౌంట్లో వేల రూపాయలను జమ చేయించి దోచుకున్నారు.వారి అకౌంట్లో 13 వేల రూపాయలు జమ అయ్యాయి. బెండి విష్ణుమూర్తి (జాబ్ కార్డు నెంబర్ 10123) ఏడు వారాలపాటు పనిచేసినట్లు నమోదు చేసి 10800 రూపాయలు అకౌంట్లో జమయ్యాయి బాలక కృష్ణారావు (జాబ్ కార్డ్ నెంబర్ 10470) 6 వారాలు పని చేసినట్లు నమోదు చేసి 7905 రూపాయలు, బాలక చంద్రశేఖర రావు( జాబ్ కార్డు నెంబర్ 10558) అకౌంట్లో 14400 రూపాయలు, ఆరంగి జగన్నాధ రావు( జాబ్ కార్డు నెంబర్ 10451) 12,600 రూపాయలు, పొందల ప్రసాదరావు (జాబ్ కార్డు నెంబర్ 10364) 12900 రూపాయలు , పొందల మధు (జాబ్ కార్డ్ నెంబర్ 10492) 14400 రూపాయలు, కుమ్మరి రామారావు (జాబ్ కార్డు నెంబరు10232 )3000 రూపాయలు వారి అకౌంట్లో జమయ్యాయి. ఉపాధి పని చేయిస్తున్న వడ్డీ తాంద్ర నారాయణ, అతని భార్య హేమలతకు వేరువేరు జాబ్ కార్డులు ఉన్నాయి. నారాయణ (జాబ్ కార్డ్ నెంబర్ 10415) 15,900 రూపాయలు, అతని భార్య హేమలత జాబ్ కార్డ్ నెంబర్ (10686) ఉపాధి పనికి వెళ్లకపోయినా 6,349 రూపాయలు అకౌంట్లో నమోదయ్యాయి. ఇలా 30 మంది వరకు ఉపాధి పనికి వెళ్లకుండా మాస్టర్ లో నమోదు చేసి వారి అకౌంట్లో వేల రూపాయలు జమయ్యాయి. దీనిపై దర్యాప్తు చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని వేతనదారులు కోరుతున్నారు.

## "తరాలు మారుతున్న రాత మారని రహదారి"

- అధికార పార్టీ నేతలలో స్పందన ఏదీ !
- తొంబై సంవత్సరాలు పూర్తి
- కావస్తున్న గ్రామీణ రహదారిగా కొనసాగింపు.
- ఇంటర్ స్టేట్ రోడ్డుగా మారే దెప్పుడు.?





**కొత్తూరు, జూన్ 17, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రజాప్రతినిధులు ఎన్నిక అవుతున్నారు. మళ్ళీ వస్తున్నారు, పోతున్నారు. అయినా కిమిడి వారణాసి రోడ్డులో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఐదున్నర కిలోమీటర్లు రహదారి రాత ఇప్పటికి మారలేదు. ఈ ఐదున్నర కిలోమీటర్లు రహదారికి ఒక చరిత్ర ఉంది. వెంకటాపురం నుండి హడ్డు బంగి వరకు గల మూడున్నర కిలోమీటర్లు, విస్తలి నుండి సీతాపురం వరకు గల మూడు కిలో మీటర్లు ఆంధ్ర భూభాగం లో ఉంది. ఐతే కలమట మోహనరావు శాసన సభ్యులు గా ఉన్న సమయంలో ఒక కిలో మీటరు సిసి రోడ్డు (డబల్ రోడ్డు )వేయించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి 1936 ఏప్రిల్ 1న ఒడిశా రాష్ట్రం ఏర్పడిన నాటినుండి గ్రామీణ రహదారిగా వుంది.కిమిడి వారణాసి రోడ్డులో ఆంధ్రప్రదేశ్ రోడ్డు లో వాహనాలు రాకపోకలు ఇబ్బందిగా మారడం, ఆంధ్ర రోడ్డుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టించుకోక పోవడం తో ఒడిశా ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు వ్యయం తో ఆల్ ఒడిశా రోడ్డు వేసుకొంది. అయిన బస్ సర్వీసులు మాత్రం ఆంధ్ర భూభాగం నుండే రాకపోకలు సాగిస్తున్నాయి.ఈ రోడ్డు గుండా ప్రతినిత్యం సుమారు ముప్పై బస్ సర్వీసులు తిరుగుతున్నాయి. వీటిలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన నాలుగు అంతర రాష్ట్ర ఆర్టీసీ సర్వీస్ లు నడుస్తున్నాయి. ఇవే కాకుండా వందలాది ప్రైవేట్ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇంటర్ స్టేట్ రోడ్డు ఆంధ్ర భూభాగం లో ఉన్నది గ్రామీణ రహదారి గా ఉంది. ఈ రోడ్డు ఇంటర్ స్టేట్ రోడ్ గా మార్పు చేస్తే అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది పదులు కావస్తున్న ఇంతవరకు ఇంటర్ స్టేట్ రోడ్ గా ఒక్క ప్రజాప్రతినిధి కృషి చేయలేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి.ప్రస్తుతం రోడ్డుకు ఇరువైపులా బెర్మ్ లు పలు చోట్ల బురద మయంగా తయారైంది. ముఖ్యంగా టూ వీలర్స్ , ఆటో యజమానులు ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు అభివృద్ధి కి చర్యలు తీసుకొంటారని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# వివాహిత అనుమానాస్పద మృతి

### పోలీసుల నిర్లక్ష్యంపై బంధువుల ఆందోళన



**భీమునిపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** భీమిలి బీచ్ రహదారి మార్లిన్ క్లే సమీపంలో జీడి మామిడి తోటలలో మంగళవారం ఓ మృతదేహం లభ్యమైంది. కృష్ణాకాలనీ కి చెందిన బంగారి కవిత (24) గా స్థానికులు గుర్తించారు. స్థానికులు, మృతురాలు బంధువుల సమాచారంతో సంఘటనా స్థలానికి భీమిలి పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు. గత 45 రోజుల క్రితం భీమిలి జోన్ కృష్ణా కాలనీకి చెందిన బంగారి పైడిరాజు తన భార్య కవిత కనబడడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో మిక్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఎర్ర మట్టి దిబ్బలు మార్లిన్ కే హోటల్ సమీపంలో చెట్ల మధ్యలో ఓ మహిళ మృతదేహం ఉన్నట్లు స్థానికులు పోలీసులకు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి మిస్సింగ్ అయిన వివాహిత బంగారి కవితగా గుర్తించారు. జీడి తోటలో అస్తిపంజరం, ఎముకలు, పుర్రె మిగిలాయి. పంజాబీ డ్రెస్ ఆనవాళ్లుగా వివాహిత కవితగా గుర్తించారు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు పోలీసులు నిర్లక్ష్యం వల్లనే కవిత మృతి చెందిందని ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులకు మృతురాలు బంధువులకూ మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. బీచ్ రోడ్డులో బైఠాయించి ఆందోళనకు దిగారు. నిందితుడు ను అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని మృతురాలు బంధువులు డిమాండ్ చేశారు. ఈనేపద్యంలో కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. వివాహిత మృతికి కారణమైన ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదంటూ పోలీసులు హామీ ఇవ్వడంతో బంధువులు ఆందోళన విరమించారు. కేసు నమోదు చేసిన పోలీసుల సమక్షంలో వైద్యులు మృతదేహా అస్తిపంజరం, ఎముకల నమూనాలను సేకరించారు. మృతరాలు కవితకు భర్త పైడ్రాజు తో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

### చిట్టివలస జ్యూట్ మిల్ విషయంపై

# భీమిలి ఏమ్మెల్యే గంటా కు వినతి



**భీమునిపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** చిట్టివలస జ్యూట్ మిల్ విషయం పై భీమిలి ఏమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కి వినతిపత్రం అందచేశారు. కార్మికులు కి రావాల్సిన బకాయిలు పి. ఎఫ్. గ్రాడ్యుటీ,ఫిక్షెడ్ డిపాజిట్ లు అలాగే మారు పేరు కార్మికులు కి రావలసిన బకాయిలు చెల్లించకుండా జ్యూట్ మిల్ భూములు అమ్మడానికి యాజమాన్యం ప్రయత్నం చేస్తున్నాడని భూములు బాగుచేసి పోల్స్ వేసి ప్రహరీలు వేస్తే నిన్న ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు అడ్డుకున్నారని తెలియచేయగా ఏమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించి ఈ నెల 22,23వ తేదీలో యాజమాన్యాన్ని పిలిపిస్తానని పి. ఎఫ్. కమిషనర్, జె. సి. ఎల్. నీ పిలిచి అన్ని యూనియన్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కార్మికశాఖ సూపర్డెంట్ రవికి కూడ వినతిపత్రం అందచేయడమైంది. నాయకులు జీరు వెంకటరెడ్డి, చిల్ల వెంకటరమణ రెడ్డి, దల్లి అప్పలరెడ్డి, మునకల ఆదినారాయణ రెడ్డి, కొండపు ఈశ్వరరావు, చిల్ల రామ్ పైడయ్య రెడ్డి, మద్దెల దేవుళ్ళు, సాడి అచ్చ రావు పాల్గొన్నారు.

## బెట్టింగ్ నిర్వాహకులపై

# ఉక్కు పాదం

- బెట్టింగ్ వెబ్ సైట్‌లపై నిఘా
- పోలీసుల అదుపులో 13 మంది ముద్దాయిలు
- సైబర్ క్రైం పోలీసుల పనితీరు భేష్

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

బెట్టింగ్ మాఫియా పై విశాఖ పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో బెట్టింగ్ నిర్వహణ చేస్తున్న వారిపై పూర్తిస్థాయిలో నిఘా పెట్టారు. విశాఖలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన ఉన్నప్పటికీ ప్రపంచ యోగాంధ్ర దినోత్సవ కార్యక్రమాలలో విశాఖ పోలీసులు బిజీగా ఉన్నప్పటికీ కూడా క్రికెట్ బెట్టింగ్ మాఫియా పై దృష్టి సారించారు. ఇందులో



భాగంగా విశాఖ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపుతున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్ ద్వార అమాయకులను తప్పు త్రోవ వైపుకు మళ్లిస్తు బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహించకుండా భగ్నం చేయడం జరిగిందన్నారు. మాయ మాటలు చెప్పి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, డబ్బుల ఆశ చూపించి, వాళ్ళ దగ్గర ఉన్న డబ్బు అంత ఖాళీ చేసే బెట్టింగ్ వెబ్ సైట్ లలో డబ్బు పెట్టేలాగా అలవాటు చేస్తూ జీవితాలను నాశనం చేస్తున్న వారిని అదుపు చేసి ప్రక్రియ లో భాగం గా సైబర్ క్రైమ్ పోలీస్ వారు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారికీ మ్యూల్ బ్యాంకు అకౌంట్స్ సప్లై చేస్తున్న కసింకోటకు చెందిన ఒక వ్యక్తిని పత్యేక మైన నిఘా విభాగమును పెట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో చాకచక్యంగా వ్యవహరించి ఇదివరకే అరెస్టు చేసి రేమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ముద్దాయి దగ్గర నుంచి రాబట్టిన సమాచారం మేరకు ఆ ముద్దాయి మ్యూల్ బ్యాంక్ ఖాతాలను డబ్బులు అవసరం ఉన్న కొంతమంది అమాయకులను వలవేసి వారి వధ ఖాతాలు సేకరించి ఆ బ్యాంకు ఖాతాలును బెంగళూరు వెళ్లే ట్రావెల్ బస్సుల ద్వారా లేదా కొరియర్ ద్వారా గాని వాటిని ప్రధాన ముదాయి కి పంపిస్తూ వుంటాడని, ఆ ప్రధాన ముదాయి తన దగ్గర పనిచేసే వాళ్ల ద్వారా ఆ ఎకౌంట్లో అన్ని కలెక్ట్ చేసుకుని వాటిని బెట్టింగ్ కోసం ఉపయోగిస్తూ ఉంటాడని చెప్పారు. దానిపై దర్యాప్తు ప్రారంభించిన విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసు వారు వివిధ కోణాల్లో దర్యాప్తు చేసి




ఆదునిక సాంకేతిక సహాయంతో ఈ యొక్క బెట్టింగ్ కార్యకలాపాలు బెంగళూరులో నిర్వహిస్తునారని తెలుసుకొని విశాఖపట్నం పోలీస్ కమిషనర్ ఆదేశాలు మేరకు బిలేకహళ్లి, బెంగళూరులో ఉన్నఒక డెన్ ను గుర్తించి దానిపై దాడి చేసి అక్కడున్న 13 మంది ముదాయిలను అదుపులో తిసుకోవడం జరిగిందని వెల్లడించారు. అలాగే వారిని అరెస్టు చేసి విశాఖపట్నం తరలించి రిమాండ్ కు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. దర్యాప్తులో బాగం గా బెట్టింగ్ కార్యకలాపాలు కోసం ఊపయోగిస్తున్న 45 మొబైల్ ఫోన్లు, 130 బ్యాక్ బుక్స్, 4 లాప్టాప్స్, 33 ఏటీఎం కార్డ్స్, 2 కౌంటింగ్ మిషన్లు సీజ్ చేయడం జరిగిందని అన్నారు. వీళ్ళు వివిధ రాష్ట్రాలకు చెందినవారని, వీళ్ళందరూ ఆన్లైన్ ద్వారా పరిచయం ఏర్పాటు చేసుకొని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ఒక దగ్గర కూడుకొని ఆన్లైన్ ద్వారా వివిధ రాష్ట్రాల్లో ఉన్న వాళ్లతో పరిచయం పరిచయం పెంచుకొన్ని వాళ్ళ ద్వారా మూల్ బ్యాంక్ అకౌంట్లను కొరియర్ ద్వారా సేకరించి వాటిని ఆన్లైన్ బెట్టింగ్ కార్యకలాపాలకు ఉపయోగిస్తూ అమాయకులైన వారిని బెట్టింగ్ ఊభిలోకి లాగి అప్పులపాలు చేయిస్తూ వారి వధ నుంచి డబ్బులు దండుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క ముదాయిలు కొన్ని టీమ్స్ గా ఉండి ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారని చెప్పారు. ఒక టీమ్ రెడ్డి అన్న462, ఇంకో టీం బెత్తహాయ్ బుక్కు52 అనే బెట్టింగ్ వెబ్సైట్స్ నడుపుతున్నారని పేర్కొన్నారు. ప్రతి టీం లో షిఫ్ట్ కు ఇద్దరు చొప్పున 24 గం పని చేస్తారని, ఈ బెట్టింగ్ నడపడానికి ప్రధాన ముదాయి అందరికీ వన్ వీక్ ఆన్లైన్ ట్రైనింగ్ ఇస్తాడని, ఈ బెట్టింగ్ నడపడానికి బ్యాంక్ అకౌంట్స్ , సిమ్ కార్డ్స్ అని ప్రధాన ముదాయి కొరియర్ ద్వారా పంపుతాడని వెల్లడించారు. ఆ యొక్క బ్యాంక్ అకౌంట్స్ వారి వద్ద గల మొబైల్స్ లో లాగిన్ అయ్యి ఈ అకౌంట్స్ వెబ్సైట్స్ కు యాడ్ చేసి. పంటర్స్ పై బెట్టింగ్ వెబ్సైట్స్ క్లిక్ చేసినపుడు వారి యొక్క వాట్సాప్ కు ఈ యొక్క బెట్టింగ్ వెబ్సైట్స్ లో అన్ని బెట్టింగ్ గేమ్స్ వివరాలు, బ్యాంకు అకౌంట్ నెంబర్, యూపీఐ ఐడి లు ఆటోమేటిక్ గా పంపబడతాయన్నారు. పంటర్స్ ఆ అకౌంట్లో బెట్టింగ్ అమౌంట్ వేస్తారు. వీలూ వారికి యూజర్ నేమ్ పాస్వర్డ్ క్రియేట్ చేసి వారి యొక్క యూజర్ ఐడి కి వారు డిపాజిట్ చేసినటువంటి అమౌంట్ను యాడ్ చేస్తారన్నారు. ఆ అమౌంట్ తో పంటర్స్ క్యాసినో, క్రికెట్ బెట్టింగ్ మొదలగు అనేక రకాల బెట్టింగ్ గేమ్స్ ఆడుతారని చెప్పారు. పంటర్స్ గెలిచినట్లైతే బెట్టింగ్ అమౌంట్ విత్డ్రా కు రిక్వెస్ట్ పెడతారని, వాటికీ డిపోసిట్ చేస్తారు, లేకపోతే విత్ డ్రా ఉండదని, అలాగే రోజు వారి వచ్చిన ప్రాఫిట్ ను ప్రతిరోజూ ఉదయం వాట్సప్ గ్రూప్ లో ప్రధాన ముదాయి అకౌంట్ వివరాలు పెట్టి ఆ అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయమంటాడని వివరించారు.

### హెచ్చరిక..

ఆన్లైన్, ఆఫ్లైన్ బెట్టింగ్లలో మీకు తక్కువ డబ్బుల పెట్టుబడికి ఎక్కువ లాభాలు వస్తాయని ప్రజలకు ఆశ చూపించి లక్షల రూపాయలు కొల్లగొట్టడం జరుగుతుందని, అందువలన ప్రజలెవరు కూడా బెట్టింగ్ గేమ్స్ జోలికి వెళ్ళకుండా ఉండాలని మనవి మరియు ఎవరైనా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ బెట్టింగ్ నిర్వహించిన, నిర్వహిస్తున్న వారికి సహకరించిన, లేదా మీరు బెట్టింగ్ లో పాల్గున్న మీ పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా కమిషనర్ ఆఫ్ పోలీస్: 7995095799 వారికి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

# ఆరోగ్య విశాఖే లక్ష్యంగా యోగాంధ్ర

## మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, జూన్ 17, మేజర్ న్యూస్:** ఆరోగ్య విశాఖ ఆవిర్భావమే లక్ష్యంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా జీవీఎంసీ జోన్–3 పరిధి ఎంవిపి కాలనీలోని ఎస్3 స్పోర్ట్స్ ఎరీనా లో జీవీఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కార్యక్రమానికి జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, మాజీ శాసనమండలి సభ్యులు పివిఎన్ మాధవ్, జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ యోగాంధ్ర ధ్యేయంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రమంతటా యోగాంధ్ర కార్యక్రమాలను నెలరోజులనుండి నిర్వహిస్తుందని, ఆరోగ్య విశాఖే లక్ష్యంగా విశాఖ నగరంలో నిత్యం యోగాభ్యాస కార్యక్రమాలు జరుగుచున్న నేపథ్యంలో జీవీఎంసీ యంత్రాంగం యోగ కార్యక్రమాలు నిర్వహించడం అందరికీ స్ఫూర్తిదాయకమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని, ప్రతి ఒక్కరూ నిత్యం యోగాసనాలు యోగా చార్యుల పర్యవేక్షణలో సాధన చేయాలన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ యోగాను ప్రపంచ దేశాలకు పరిచయం చేసి పది సంవత్సరాలు పూర్తయి 11వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా జూన్ 21న విశాఖ వేదికగా 5 లక్షల మంది భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి రికార్డును విశాఖ నగరం దక్కించుకోనున్నదన్నారు. విశాఖ కీర్తిని ప్రపంచానికే తెలిసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో రెండు కోట్ల మంది ప్రజలు యోగ క్రియల్లో పాల్గొనేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. విశాఖ నగర కార్పొరేటర్లు, జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తూ విశాఖ నగర ప్రజలను పెద్ద ఎత్తున పాల్గొనేలా స్ఫూర్తినిస్తున్నారన్నారు. ప్రతి ఒకరు తమ పిల్లలను విద్యార్థి దశ నుంచే యోగ సాధన చేసేలా కృషి చేయాలని మేయర్ పేర్కొన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ కార్యక్రమాలు విశాఖలో నిర్వహించడం విశాఖ ప్రజలకే గర్వకారణమని భారత ప్రధాని సహకారంతో కూటమి ప్రభుత్వం విశాఖ వేదికగా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నందున రాష్ట్రంలోనే రెండు కోట్ల జనాభాతో పాటు విశాఖ నగరంలో ఐదు లక్షల మంది ప్రజలు ఈ యోగా కార్యక్రమాల్లో నేరుగా పాల్గొంటున్నందుకు ఎంతో ఆనందదాయకమన్నారు.ప్రజలందరూ ఈ యోగాను నిత్య క్రియగా భావించి ప్రతిరోజు యోగ సాధన చేయాలని తెలిపారు. తదుపరి మాజీ శాసనమండలి సభ్యులు పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ విశాఖ వేదికగా జూన్ 21న నిర్వహిస్తున్న యోగ కార్యక్రమం ద్వారా విశాఖ ప్రపంచ కీర్తిని చాటి చెప్పే సదావకాశం మనకు దక్కడం గర్వకారణమని పేర్కొన్నారు. యోగాచార్యులు ఈ కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్లు, జీవీఎంసీ అధికారులు ఉద్యోగులు అందరితో యోగ క్రియలను చేయించిన అనంతరం శాసనమండలి సభ్యులు అందరితో యోగా సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పి.ఉషాశ్రీ, గొలగాని వీరారావు, బిపిన్ కుమార్ జైన్ జీవీఎంసీ కార్యదర్శి బి.వి రమణ, జోనల్ కమిషనర్లు కె.శివప్రసాద్, రాము, ఇప్పి నాయుడు, కనకమహాలక్ష్మి, మల్లయ్య నాయుడు, హేమావతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) డి.లక్ష్మి, డిపిఓలు ఏపీడి లు, జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతం సైన్స్ కోర్సులలో అడ్మిషన్లు

**విశాఖపట్నం, జూన్ 17, మేజర్ న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా నిర్వహిస్తున్న బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులలో ప్రవేశానికి జూన్ నెల 22వ తేదీన జరిగే గీతం అడ్మిషన్ టెస్ట్ (గ్యాట్–2025) ద్వారా ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విత్ కాగ్నిటివ్ సిస్టమ్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, మేథ్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 4 సంవత్సరాల బిఎస్సీ(ఆనర్స్) కోర్సులు, 3సంవత్సరాల బిసిఎ కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే అప్లైడ్ మేథ్స్, బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ, డేటా సైన్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 2 సంవత్సరాల ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వీటితో పాటు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఎ) కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కోర్సులలో ప్రవేశానికి జున్ 19వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు, గ్యాట్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోదలచిన వారు పూర్తి వివరాల కోసం గీతం వెబ్‌సైట్ www.gitam.edu ను సంప్రదించవచ్చునన్నారు.

# పోర్ట్‌కు రెండు ప్రతిష్టాత్మక సీఎస్ఆర్ అవార్డులు



**విశాఖపట్నం, జూన్ 17, మేజర్ న్యూస్:** విశాఖ పట్నం పోర్ట్ అథారిటీ ఢిల్లీ లో జరిగిన 11వ వార్షిక గ్రీన్‌టెక్ సీఎస్ఆర్ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో రెండు విజేత అవార్డులను అందుకుంది. ఆరోగ్య సంరక్షణ ప్రోత్సాహం , నైపుణ్యాభివృద్ధి విభాగాలలో వీపీఏ చేపట్టిన విశిష్టమైన కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి. గ్రీన్‌టెక్ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం పది విభాగాల్లో అత్యుత్తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంస్థలకు ఈ అవార్డులు ప్రదానం చేస్తుంది. ఆధునికమైన, సమర్థవంతమైన సామాజిక అభివృద్ధికి పోర్ట్ సీఎస్ఆర్ కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఆదివాసీ మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాల కోసం చేపట్టిన కార్యక్రమాలు ప్రత్యేకంగా నిలిచాయి. **ఆరోగ్య సంరక్షణ విభాగంలో వీపీఏ చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలు:** ఉచిత మెడికల్ క్లినిక్‌లకు ఆర్థిక సహాయం. లయన్స్ క్యాన్సర్ అండ్ జనరల్ హాస్పిటల్‌లో పర్యావరణ నిర్వహణ సదుపాయాల నిర్మాణానికి మద్దతు.ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు మిడ్–డే మీల్స్‌కు నిధులు అందించడం **నైపుణ్యాభివృద్ధి విభాగంలో:** స్థానిక యువతకు మరియు మార్జినలైజ్డ్ వర్గాలకు ఉద్యోగావకాశాలు అందించేలా మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగాల కోసం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ఈ అవార్డులు, వీపీఏ యొక్క దీర్ఘకాలిక సామాజిక బాధ్యత పట్ల ఉన్న నిబద్ధతకు మరియు సమాజ అభివృద్ధిలో పెట్టుబడి పెట్టే వ్యూహాత్మక దృక్పథానికి అద్దం పడుతున్నాయి. గ్రీన్ టెక్ అవార్డులలో విశాఖపట్నం పోర్ట్ రెండు విభాగాలలో విజేతగా నిలవడం పట్ల పోర్ట్ చైర్ పర్సన్ డా. ఎం. అంగముత్తు సంతోషం వ్యక్తం చేసారు. ఈ విజయానికి కారకులైన ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు. సామాజిక పరంగా సమగ్ర అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని పిలుపునిచ్చారు. పోర్టు కార్యదర్శి టి. వేణుగోపాల్ పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి




**విశాఖపట్నం, జూన్ 17, మేజర్ న్యూస్**అధికారులు సమన్వయంతో పనిచేసి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు పేర్కొన్నారు. మంగళవారం ఎ.యు. కన్వెన్షన్ సెంటరులో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రంలో యోగాంధ్ర విధుల ప్రత్యేక అధికారులు, పోలీసు, వివిధ శాఖల అధికారులతో బస్సులు ఏర్పాటు, ప్రజలు, విద్యార్థుల తరలింపు, పార్కింగు, ట్రాఫిక్, పారిశుధ్యం తదితర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసే ప్రజలు, విద్యార్థులను జాగ్రత్తగా తీసుకువచ్చుట, ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా కేటాయించిన స్థలాలకు చేర్చుట, తిరిగి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చుట లక్ష్యంగా పెట్టుకొని అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. విజయనగరం, శ్రీకాకుళం, పాడేరు, అనకాపల్లి జిల్లాల నుండి వచ్చే ప్రజలను వారికి కేటాయించిన బ్లాకులకు నేరుగా తరలించాలన్నారు. వారికి కేటాయించిన బ్లాకులకు సంబంధించిన సమాచారం, పార్కింగు వివరాలను సంబంధిత సిబ్బందికి ముందుగానే తెలియజేయాలన్నారు. పార్కింగు ప్రదేశాలలో మైక్, లైటింగు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పోలీసు, ఆర్.టి.సి., రవాణా శాఖ సిబ్బందిని నియమించాలన్నారు. ప్రతి బస్సుపై సంబంధిత సచివాలయం వివరాలను తెలియజేస్తూ బ్యానరు ఏర్పాటు చేయాలని తెలిపారు. యోగా చేసే ప్రతి కంపార్టుమెంటుకు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. యోగా నిర్వహించే ప్రదేశాలకు దగ్గరలో గల పబ్లిక్ టాయిలెట్స్, వివిధ హోటల్, రెస్టారెంట్స్ చెందిన టాయిలెట్స్ ప్రజలు వినియోగించుకొనుటకు అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమం నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డ్రైవర్లు అప్రమత్తతగా ఉండాలని, జాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రజలను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. వాహనాల రాకపోకల పర్యవేక్షణ, వాహనాల మెయింటెనెన్స్ కు సంబంధించి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు సరఫరా చేయాలని, టాయిలెట్స్, పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలని చెప్పారు.

# సామాన్యులకు బేజారు మధురవాడ రైతు బజారు





**మధురవాడ, జూన్ 17, మేజర్ న్యూస్:** సామాన్యులు మధ్యతరగతి మానవుల కోసం ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన రైతుబజార్లు నేడు సామాన్యులు రైతు బజార్లోకి అడుగు పెట్టాలంటే బేజారుమంటున్నారు. వివరాల్లోకి వెళ్తే విశాఖపట్నం జోన్ 2 పరిధిలో మధురవాడలో ఏర్పాటు చేసిన రైతు బజారు సామాన్యులకు మధ్యతరగతి మానవులకు నడ్డి విరుస్తుందని చెప్పొచ్చు. అసలే ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్న మధురవాడ దీనికి తోడు రైతు బజార్ కి వెళ్లాలంటే పద్మవ్యూహంలో అడిగిపెట్టినట్టుగా ఉంటుంది. రైతు బజార్ కు లోనికి వెళ్లడానికి వాహనాలకు సరైన మార్గం లేక వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు రైతు బజార్ బయట ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల వాహనాలు రోడ్లపై పెట్టి లోనికి వెళ్లి పరిస్థితి. దీనివలన వాహనదారులకు పోలీస్ వారు చలానాలు బహుమతులుగా ఇస్తున్నారు. రైతు బజార్లో దొరికే కూరగాయలు అంతంత మాత్రమే సీజనల్గా దొరికే వాటినే రైతు బజార్లో ఎక్కువ శాతం అమ్ముతున్నారు తప్ప అన్ని రకాల కూరగాయలను రైతు బజార్లో తెచ్చే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవడం లేదు. ఇక పార్కింగ్ పై ఉన్న శ్రద్ధ రైతు బజార్ పరిసరాలలో లేదు వాహనాలు మట్టి రోడ్లో గతుకులలో జారిపడే ప్రమాదం ఉంది. ఇక ఏర్పాట్లు అంతంత మాత్రమే లోనికి వెళ్తే సగం సగం పనులతో అభివృద్ధి కార్యక్రమాలు సరైన సమాచారం లేకపోవడం తో వినియోగదారులు తికమకపడుతున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ సిబ్బంది జీవీఎంసీ అధికారులు రైతు బజార్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి వినియోగదారులకు సరైన సౌకర్యాలు కల్పించి అన్ని రకాల కూరగాయలు పళ్ళు అందుబాటులో తేవాలని కోరుచున్నారు.

# కేర్ హాస్పిటల్ వైద్యుడు రవి వట్టిపల్లికి అరుదైన గౌరవం



**ఆరిలోవ, జూన్17, మేజర్ న్యూస్ :** కేర్ హాస్పిటల్స్, విశాఖపట్నంలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. రవి వట్టిపల్లి ఇటీవల థాయిలాండ్‌లోని బ్యాంకాక్ నగరంలో జరిగిన ఆసియా పసిఫిక్ నీ ఆర్థ్రోప్లాస్టీ కోర్సు – 2025 కు ఫ్యాకల్టీగా ఆహ్వానించబడ్డారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో కణీ మార్పిడి శస్త్రచికిత్సలో తాజా పరిణామాలు, సాంకేతికతలు, నిపుణుల అనుభవాలు అనే అంశాలపై చర్చ జరిగిందని తెలిపారు.డా. వట్టిపల్లి భారత్ తరపున ప్రాతినిధ్యం వహించిన ఐదుగురు ఫ్యాకల్టీ సభ్యులలో ఒకరుగా పాల్గొన్నారు.మొదటి రోజులో జరిగిన సంక్లిష్టమైన కీ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలపై ప్యానెల్ చర్చలో భారత బృందంతో కలిసి పాల్గొన్నారు. డా. వట్టిపల్లి అనేక క్లిష్టమైన కేసుల వివరాలను ప్రస్తావించారు ు ముఖ్యంగా రోబోటిక్ సహాయంతో ఒక్కే దశలో పూర్తవగలిగిన కేసులు, ఇవి సాధారణంగా పరంపరగా జరిగే రెండు శస్త్రచికిత్సలు కావలసినవే. ఈ రోబోటిక్ సాంకేతికత ఆధారంగా మెరుగైన అచ్చుతప్పులేని ఫలితాలు సాధ్యమయ్యాయని వివరించారు. ఈ అంతర్జాతీయ వేదికలో డా. వట్టిపల్లి పాల్గొనడం ద్వారా శస్త్రచికిత్స రంగంలో భారత ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా, ప్రపంచ స్థాయి నూతన పరిజ్ఞానాన్ని మన దేశానికి అందించాలనే ఆయన సంకల్పం మరోసారి వ్యక్తం చేశారు. జరుగకుండా డ్రైవర్లు అప్రమత్తతగా ఉండాలని, జాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రజలను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. వాహనాల రాకపోకల పర్యవేక్షణ, వాహనాల మెయింటెనెన్స్ కు సంబంధించి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు సరఫరా చేయాలని, టాయిలెట్స్, పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలని చెప్పారు.

### యోగాను దినచర్యగా

# అలవర్చుకోవాలి

### జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్





**పార్వతీపురం, జూన్ 17 ,(మేజర్ న్యూస్ ) :** ఈ నెల 21వ తేదీన విశాఖ ఆర్.కె.బీచ్ లో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. మంగళవారం నాడు సాలూరు నియోజకవర్గం పరిధిలో గల మక్కువ మండలం శంబర గ్రామం సమీపంలో గల వెంగళరాయ సాగర్ ప్రాజెక్ట్ వద్దగల ఏనుగు కొండ వద్ద జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ తో పాటు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నం ఆర్కే బీచ్ లో జరగనున్న యోగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. నేటి ఉరకలు , పరుగుల జీవితంలో మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగాను అలవాటుగా చేసుకోవాలని ఆమె చూచించారు. యోగాంధ్ర కార్యక్రమంలో బాగంగా రంగుల బెలూన్లను గాల్లోకి వదలి యోగాంధ్రకు పిలుపునిచ్చారు. ఏనుగుల కొండ ప్రాంతం చాలా మందికి తెలియదని, ఇటువంటి పర్యాటక ప్రాంతంలో యోగాను నిర్వహించు కోవడం వలన ఈ ప్రాంతంలో ఉండే ప్రకృతి అందాలు, ఆహ్లాదకర వాతావరణం ప్రజలకు తెలిసే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆత్మీయ ఆహ్వానం మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 21న విశాఖలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమానికి జిల్లావాసులు కూడా స్వచ్ఛందంగా హాజరై యోగాలో పాల్గొనాలని కోరారు. జిల్లాకు చెందిన 28వేల మంది విద్యార్థులు యోగాలో పూర్తిగా శిక్షణ పొంది, భారత ప్రధాని ముంగిట 108 సూర్య నమస్కారాలను ప్రదర్శించనున్నట్లు మంత్రి తెలిపారు. అంతేకాకుండా ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రితో కలిసి కూర్చోనేది మన పిల్లలే కావడం మనకు ఎంతో గర్వకారణమని అన్నారు. ఇక్కడ నేర్చుకున్న ప్రతీ ఒక్కరూ తమ ఇంటిలోని కుటుంబ సభ్యులకు, పిల్లలకు యోగాను నేర్పించి అలవాటుగా చేయాలని మంత్రి సూచించారు. యోగా దినచర్యలో ఒక భాగం కావాలని మంత్రి విద్యార్థులకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ.. పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలను నిర్వహించి, వాటిని ప్రమోట్ చేసే దిశగా ఏనుగుల కొండ వద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ప్రకృతి సోయగాలు, సహజ సిద్ధ అందాలకు నెలవు మన్యం జిల్లా అని, అటువంటి ప్రకృతి సోయగాలతో కూడిన ప్రాంతం ఏనుగుల కొండ అని కలెక్టర్ తెలిపారు. భవిష్యతులో ఇక్కడ బోటింగ్, ట్రెక్కింగ్ వంటి పలు సదుపాయాలు కల్పిస్తూ, దీన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచేందుకు ఈ ప్రాంతం అనుకూలమని అన్నారు. జిల్లాలో యోగాంధ్రను బాగా చేస్తున్నారని, ఇది రోజు వారీ కార్యక్రమాల్లో ఒక భాగం కావాలని కలెక్టర్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. అంతకుముందు అధికారులతో కలిసి రంగుల బెలూన్లను గాల్లోకి వదలి యోగాంధ్రకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్రరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ , ఎస్ బాస్కరరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ,టి జగన్మోహనరావు, జిల్లా పంచాయతీ అధికారి టి కొండలరావు, ఐసిడిఎస్ పీడి, డాక్టర్ , టి కనకదుర్గ, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ , బి సుశీల, ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ ప్రభాకరరావు తదితర అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అన్ని శాఖలకు చెందిన అధికార సిబ్బంది, ఉపాధి వేతన దారులు, వెలుగు మహిళా సంఘాలు యోగ శిక్షకులతో పాటు పాటు తదితరులు పాల్గొన్నారు.




## సీతానగరం వంతెన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**సీతానగరం జూన్ 17 మేజర్ న్యూస్ :** పార్వతీపురం నియోజకవర్గం సీతానగరం మండలంలోని స్వర్ణముఖి నదిపై నిర్మిస్తున్న వంతెన, రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మంగళవారం ఉదయం పరిశీలించారు. కాంట్రాక్టర్లు సంబంధిత అధికారులతో మాట్లాడి పనుల నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్దేశించారు. ఈ సందర్భంగా స్థానికులు వంతెనపై లైట్లు లేకపోవడంతో ఇబ్బందిగా ఉందని చెప్పడంతో స్పందించిన ఎమ్మెల్యే, త్వరలోనే ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే చూపిన అభిమానానికి స్పందనకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే వంతెనతోపాటు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకొండలో వెన్నుపోటు పుస్తకావిష్కరణ



**పాలకొండ, జూన్ 17, మేజర్ న్యూస్:** బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలో ప్రజలకు వెన్నుపోటు పొడిచి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న చంద్రబాబు నాయుడు పాలనపై వెన్నుపోటు పుస్తకాన్ని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు చేస్తున్న అరాచకాలు, ఏడాది పాలనలో చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమం లో పట్టణ వైకాపా అధ్యక్షులు వెలమల మన్మధ రావు, కడగల రమణ, కోడెం విజయకుమార్, భాసూరు కాంతారావు, కోట ఆజయ్, కనపక సూర్య ప్రకాష్,దుప్పాడా పాపినాయుడు, మెహన్, చిన్ని నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కురుపాం ఎమ్మెల్యేని కలిసిన జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు



**గుమ్మలక్ష్మీపురం, జోన్ 17 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరిని మంగళవారం మన్యం జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మహిళా సంఘాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే ని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే జగదీశ్వరి సానుకూలంగా స్పందించి మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహాయం ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో జిల్లా మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ కె.లలితకుమారి, సెక్రెటరీ సుబ్బలక్ష్మి, ట్రెజరర్ పి.రాజేశ్వరి, తదితరులు ఉన్నారు.

## పణుకుపేటలో పొలం పిలుస్తుంది




**సీతానగరం జూన్ 17 మేజర్ న్యూస్:** మండలంలో పణుకు పేట గ్రామంలో మండల వ్యవ సాయ శాఖ అధికారి ఎస్ అవి నాష్ ఆధ్వర్యంలో పొలం పిలు స్తుంది కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది . ఈ కార్యక్ర మంలో రైతులతో మాట్లాడుతూ ఆయన గ్రామీణ విత్తన్నోత్పత్తి పథకంలో భాగంగా బిపిటి - 2846 రకాన్ని సబ్సిడీ పై అందజేయడం జరుగుతుందని. ఇది అత్యధిక దిగుబడి వచ్చే రకం దీని పంట కలం 145 నుండి 150 రోజులు 40 నుండి 50 బ్యాగులు వరకు దిగుబడి వస్తుంది అని అంచనా సన్న బియ్యం మరియు తినడానికి అణువు అయినా రకము ఆహారానికి అణువు అయినా రకము దీని నుంచి 65% శాతము వరకు బియ్యం వస్తుంది అగ్గి తెగుళ్ళు . మేడవిరుపు తెగుళ్ల . ఆకుముడత తెగుళ్ళుల ను తట్టుకుంటుంది. ఈ విత్తనాలను రైతులకు అందించడం జరిగిందని అలాగే కౌలు రైతులు కార్డులు కోసం వెంటనే గ్రామ వ్యవసాయ సహాయకులను కలవాలి అని కౌలు రైతు కార్డులని వెంటనే రైతులకి అందజేయడం జరుగుతుంది అని గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా ఆన్లైన్ చేపించి రైతులకి ఇప్పించడం జరుగుతుంది అని తెలియజేసారు. పిఎండిఎస్ కిడ్స్ లను 220 బ్యాగ్ ల వరకు సీతానగరం మండలం లో అన్ని గ్రామాలలో రైతులకు అందజేశాము అని నావ ధన్య సాగు మరియు పిఎండిఎస్ కిడ్స్ పొందిన రైతులు ఖరీఫ్ ముందుస్తు వర్షలకు పచ్చి రొట్ట ఎరువులు గా పొలాల్లో వేసుకోవాలి అని దీని ద్వారా కార్బన్ శతము మరియు భూమి లో పోషక విలువలు పెరిగి ఆరోగ్యావంతమైన పంటను పండిచ్చుటకు మరియు కలియ గాలిపి దున్నడం వల్లనా వారి దుబ్బులు శాతము పెరుగుతాయి అని కుదుళ్లు శతము పెరుగుతుంది అని రైతులకు వివరించారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

## నీటి కొరత తీర్చడం పట్ల కృతజ్ఞతలు



**పాలకొండ, జూన్ 17, మేజర్ న్యూస్:** మండలంలో బడ్డుమాసింగి గ్రామంలో గవర్నమెంట్ పరిషత్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్, అంగన్వాడీ స్కూల్ బిల్డింగ్ గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో నీటి కొరత ఉండటం వల్లన విద్యార్థుల ఉపాధ్యాయులు ఏంతో ఇబ్బందిలు పడటం చవిచూసిన సందర్భంగా కూటమి ప్రభుత్వం రాగానే స్థానిక నియోజకవర్గ కూటమి జనసేన శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ దృష్టికి స్థానిక కూటమి నాయుకులు వేణువు అనిల్ కుమార్ ఎంపీటీసీ నిమ్మక దుర్గమ్మ ఎమ్మెల్యే దృష్టికి తీసుకోవెళ్లడం జరిగింది వెంటనే ఎమ్మెల్యే స్పందించి గవర్నమెంట్ పరిషత్ ట్రైబల్ స్కూల్కి అంగన్వాడీ స్కూల్ కి నీటి కొరత తీర్చడం జరిగింది కార్యక్రమంలో కూటమి నాయుకులు స్థానిక జనసేన నాయుకులు వేణువు అనిల్ కుమార్ జనసేన ఎంపీటీసీ ప్రతినిధి నిమ్మక ప్రసాద్ రావు, స్కూల్ హెచ్ఎం మండల సంధ్యారాణి, అంగన్వాడీ టీచర్ కొండగొర్రి చామంతి, కూటమి నాయుకులు వేణువు భీమలింగం, పుట్టా శ్రీనువాసరావు, చింతాడ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కి విద్యార్థుల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు ధన్యవాదములు తెలియజేసుకున్నారు ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలుకి సేవచేసుకునే ఎమ్మెల్యే ని గెలిపించుకొని చాలా మంచి పని చేసాం అని గ్రామ ప్రజలు తమ అభిప్రాయం తెలియజేసుకున్నారు



## సీమలవానివలస గ్రామ సమస్యలు పరిష్కరించాలి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 17 (మేజర్ న్యూస్):** కురుపాం నియోజకవర్గం, గరుగుబిల్లి మండలం, శివ్వాం గ్రామ పంచాయతీకి చెందిన సీమలవానివలస గ్రామస్తులు గ్రామంలోని మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ మంగళవారం ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరికి తన క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో వినతిపత్రం ఇచ్చారు. మా గిరిజన గ్రామంలో వర్షకాలంలో మట్టి రోడ్డు వలన ఇబ్బంది పడుతున్నామని, కావున సిసి రోడ్డు లేదా బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరారు.అలాగే గ్రామములో ఉన్న పాఠశాల భవనం శిథిలావస్థలో ఉన్నందున నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని, త్రాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్ కారిపోతున్నందున కొత్త వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మీ గ్రామ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తానని తెలిపారు.

## టిడిపిలో హీరో ఆఫ్ ది ఇయర్ "ధనుంజయ".!

### ధనుంజయ ను వరించిన మూడు పదవులు.!

### స్థానిక సంస్థలు గెలుపే లక్ష్యంగా పదవులు



**మెరకముడిదాం జూన్ 17 మేజర్ న్యూస్:** మండల తెలుగు దేశం పార్టీలో ఈ ఏడాది బైరిపురం మాజీ సర్పంచ్ కెంగువ."ధనుంజయ హీరో ఆఫ్ ది ఇయర్" గా నిలిచారు. ఆయనకు ఎన్నికల అబ్జర్వర్ గా పార్టీ నియమించింది. ఇదివరకు మండలంలో పార్టీ పరంగా రెండు పదవులు ఉండగా, మండల నాయకుల సిఫార్సుల మేరకు, అధిష్టానం ఆయన పనితీరు పై నమ్మకం తో ఇప్పుడు మూడోది ఎన్నికల అబ్జర్వర్ పదవి ని పార్టీ అధిష్టానం కట్టబెట్టడం తో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ధనుంజయ నియామకం తో మండల తెలుగుదేశం పార్టీలో కొత్త జోష్ మొదలైంది. దీంతో పార్టీ కేడర్ లో నూతన ఉత్సాహం ఉరక లేస్తుంది. పార్టీ బలోపేతం దిశగా చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు ఈ నియామకం చేపట్టారని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకు నియామకం చేపట్టిన కోపరేటివ్ నామినేటెడ్ పదవులు, పార్టీ సంస్థాగత పదవులు భర్తీ కూడా సీనియర్ టిడిపి నాయకులు, మొదటి నుండి కష్టించి పనిచేసిన గెలుపు గుర్రాలకే కట్టబెట్టారు. ఆ నియామకాలుతో పార్టీ బలోపేతం అయ్యి , ఆశించిన ఫలితాలు ఇచ్చి పార్టీ మైలేజ్ పెరగడంతో అదే ఫార్ములా తో ఇప్పుడు కూడా స్థానిక ఎన్నికల కోసం కష్టించి పనిచేసే వారిని ఎంపిక చేసి ఎన్నికల అబ్జర్వర్ గా నియమించాలనే అధిష్టానం ఆలోచన తో "ధనంజయ" కు ఈ పదవి ఇచ్చినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో ఇదివరకు పార్టీ పదవులు పొందిన సీనియర్ తెలుగుదేశం నాయకులు, ఇటీవల పార్టీలో వివిధ హోదాల్లో నామినేటెడ్ పదవులు పొంది కొనసాగుతున్న నాయకులు అంతా కలిసి కట్టుగా ఈ ఏడాది చివరలో లేదా! వచ్చే ఏడాది ప్రథమార్ధంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలం లో 29 సర్పంచ్ స్థానాలను,16 ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవడానికి అధినాయకత్వం వీరిని రంగంలో కి దించిందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద పార్టీ ప్రధాన కార్యదర్శిగా, క్లస్టర్ కోఆర్డినేటర్ గా కొనసాగుతున్న కెంగువ. ధనంజయను ఇప్పుడు బొబ్బిలి నియోజకవర్గం రామభద్రపురం మండల ఎన్నికల అబ్జర్వర్ గా నియమించడం హర్షదాయకం. కాగా తన నియామకంనకు అన్ని విధాలా సహకరించిన మండల నాయకులైన మాజీ ఎంపీపీలు తాడ్డి. సన్యాసినాయుడు, కోట్ల మోతిలాల్ నాయుడు, తాడ్డి. చంద్రశేఖర్ లకు కెంగువ.ధనుంజయ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 17 (మేజర్ న్యూస్):** రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ కోరారు. మంగళవారం ఆయన జియ్యమ్మవలస మండలం, పెద్దబుడ్డిడి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా బిపిటి – 2846 రకాన్ని సబ్సిడీ పై అందజేయడం జరుగుతుందని, ఇది అత్యధిక దిగుబడి వచ్చే రకమనీ దీని పంటకాలం 145 నుండి 150 రోజులు, 40 నుండి 50 బ్యాగులు వరకు దిగుబడి వస్తుందని అన్నారు. సన్న బియ్యం మరియు తినడానికి అణువు అయినా రకము ఆహారానికి అణువు అయిన రకమని, దీని నుంచి 65% శాతము వరకు బియ్యం దిగుబడి వస్తుందన్నారు. అగ్గి తెగుళ్ళు,మేడవిరుపు తెగుళ్ల ఆకుముడత తెగుళ్ళలను తట్టుకుంటుందనీ ఈ విత్తనాలను రైతులకు అందించడం జరిగిందని అన్నారు. అలాగే కౌలు రైతులు కార్డులు కోసం వెంటనే గ్రామ వ్యవసాయ సహాయకులను కలవాలని, కౌలు రైతు కార్డులని వెంటనే రైతులకి అందజేయడం జరుగుతుందని అన్నారు. పిఎండిఎస్ కిట్ లను కూడా రైతులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయభారతి, మరియు గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బేబీనాయనను కలిసిన నీటి పారుదల శాఖ అధికారులు



**బొబ్బిలి, జూన్ 17: మేజర్ న్యూస్:** బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నీటిపారుదల శాఖ ఎస్ ఇ ఎస్. కవిత గౌరవ ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో జల్ జీవన్ మిషన్ ద్వారా మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయవలసిన గ్రామాల గురించి, మండలాల వారీగా పెండింగ్ పనులకు గాను ప్రతిపాదనలు మరియు ప్రస్తుతం అమలులో ఉన్న మంచినీటి సరఫరా నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో, రానున్న 6 నెలల్లో ప్రతి గడపకు మంచినీరు అందించేలా కృషి చేస్తున్నట్లు ఎస్ఇ ఎస్.కవిత తెలిపగా, ఈ సమన్వయంలో గౌరవ ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ది కీలకపాత్ర అంటూ ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన ఆయనను కొనియాడారు.

## ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా మక్కువ



**నెల్లిమర్ల, జూన్ 16, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా బూరాడపేటకు చెందిన మక్కువ రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు విజయనగరం ఓ ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో సంఘం జోనల్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి రమణకు నియామక పత్రం అందించారు. మక్కువ రమణ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సంక్షేమం కోసం కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వ గుర్తింపు కోసం సంఘం చేపట్టిన చురుగ్గా పాల్గొంటానని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు. తనను ఎన్నుకున్న సంఘం సభ్యులు, జోనల్ నాయకులకు, నూతన అధ్యక్షుడు పైడిరాజుకి రమణ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జోనల్ గౌరవాధ్యక్షులు మమ్ముల తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి గెద్ద చిరంజీవి, ఉపాధ్యక్షుడు అల్లాడ త్రినాథరావు, సలహాదారు కోన ప్రకాష్ పాల్గొన్నారు.

## సీతానగరంలో వెన్నుపోటు పుస్తకావిష్కరణ



**సీతానగరం జూన్ 17, మేజర్ న్యూస్:** బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలో ప్రజలకు వెన్నుపోటు పొడిచి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న చంద్రబాబు నాయుడు పాలనపై వెన్నుపోటు పుస్తకాన్ని స్థానిక పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు చేస్తున్న అరాచకాలు, ఏడాది పాలనలో చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమం లో వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ఏడాది పాలనపై వైసీపీ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ



**గరుగుబిల్లి ,జూన్ 17, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజలకు వెన్నుపోటు తప్ప ఒరిగిందేమీ లేదని మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుత రావు అన్నారు.మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పెద్దూరు, తదితర గ్రామాల్లో బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలో ప్రజలకు వెన్నుపోటు పొడిచి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న చంద్రబాబునాయుడు పాలనపై వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించా రు. ఈసందర్భంగా మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ అచ్యుత రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న అరాచ కాలు ఏడాది పాలనలో చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఏడాది కాలముగా వ్యవస్థ ల నిర్వీర్యం నుంచి ప్రజాస్వామ్య విధ్వంసం వరకు ఈపుస్తకంలో ప్రతి అంశమును పొందుపరచడం జరిగిం దని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పెద్దూరు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెర్లి ఎల్లము నాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశెట్టి ఇందుమతి, బొబ్బిలి వెంకటదామోదరావు, అంబటి గౌరునాయుడు,దాసరి మాధవరావు నాయుడు,మర్రాపు శ్రీనువాసరావు, గొంగాడ తిరుపతి రావు, మర్రాపు కృష్ణ,తెర్లి అప్పల నాయుడు, గంట సింహాచలం,తది తరులు పాల్గొన్నారు.

## రోగుల సహాయకులకు అమృత హస్తం ద్వారా అన్నదానం



**చీపురుపల్లి జూన్ 17 మేజర్ న్యూస్:** పట్టణంలోని మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల సహాయకులకు అమృత హస్తం ద్వారా నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు బివి గోవిందరాజులు తెలిపారు. మంగళవారం సంస్థ ఆధ్వర్యంలో రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉచితంగా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఆయన కోరారు. వివాహ దినోత్సవాలు, జన్మదిన వేడుకలు తదితర కార్యక్రమాల సందర్భంగా వారి సహకారాన్ని నిత్యాన్నదాన పథకానికి అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు, మానవీయత స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలు పరిశ్రమలు ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సాహం



**గరుంగుబిల్లి, జూన్ 17, మేజర్ న్యూస్:** డ్వాక్రా మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పార్వతీ పురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఐ బి) రామ్మోహనరావు అన్నారు. మహిళా సంఘాల సభ్యు లు పారిశ్రామికవేత్తలు కావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈనేప థ్యంలో వెలుగు సిబ్బంది రుణ లక్ష్యా లను అధిగమించాల్సి ఉందని వెలు గు సిబ్బందికి డి పి ఎం లు రామ్మో హనరావు, బడే బంగారమ్మలు దిశ నిర్దేశం చేశారు. గృహ అవసరాల ప్రణాళికలు అమలుపై డ్వాక్రా మహి ళలు సూక్ష్మ మరియు చిన్న తరహా పరిశ్రమలు (ఎం సి పి) ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా వ్యక్తిగత రుణాలు మంజూరు నిమిత్తం డి పి ఎం లు రామ్మోహనరావు, బడే బంగారమ్మలు మండల వెలుగు కార్యాలయం సిబ్బందితో కలిసి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ దీక్షను మంగళవారం కలి శారు. అదే విధంగా మహిళా సంఘా ల సభ్యులతో నిర్వహించిన సమా వేశంలో మాట్లాడడంతో పాటు వెలుగు కార్యాలయం పనితీరును పరిశీలించారు. అనంతరం డి పి ఎం రామ్మోహనరావు మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యుల యొక్క బయోమెట్రిక్ ప్రక్రియను ఆన్ లైన్ లో గ్రామ పంచాయతీల పరిధిలోని వి వో ఏ లు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు,తోయక చంద్ర మోహన్, వి లక్ష్మణరావు, మరియదాసులకు సూచించారు. డిపిఎం బడే బంగారమ్మ మాట్లా డుతూ మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యా లను అధిగమించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ ఏ పి ఎం ముదిలి చినతల్లి, మండల వెలుగు కార్యా లయం సిబ్బంది ఉడమల శాంతి కుమారి, వి వో ఏ లు ఇజ్జురోతు గౌరీ, బొబ్బిలి జ్యోతి,తదితరులు పాల్గొ న్నారు.

## గరుగుబిల్లి పాఠశాలలో పాఠ్యపుస్తకాలు పంపిణీ



**గరుగుబిల్లి, జూన్ 17, మేజర్ న్యూస్:** విద్యార్థులు చక్కగా చదువు కుని పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని మండల కేంద్రంలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాల కమిటీ చైర్మన్ తుమ్మగుంట శంకర్రావు అన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసిన పాఠ్య పుస్తకాలను మంగళవారం పాఠశాల కమిటీ చైర్మన్ శంకర్రావు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలను కల్పించడం జరుగు తుందన్నారు. పాఠశాల ప్రధా నోపాధ్యాయులు గుల్ల శంకర్రావు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు యూనిఫామ్ లు,బ్యాగులు, తదితర వాటిని అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించు కోవ డంతో పాటు విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈకార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బోను శివకృష్ణ,తదితరులు పాల్గొ న్నారు.

## భూముల రీ సర్వేలో తప్పిదాలు జరగకుండా చూడాలి



**గరుగుబిల్లి, జూన్ 17, మేజర్ న్యూస్:** గ్రామాల్లో ప్రస్తుతం జరుగు తున్న భూముల రీ సర్వేలో తప్పిదాలు జరగకుండా చూడాలని పార్వతీపురం మన్యం జిల్లా సర్వే శాఖ అధికారి పి లక్ష్మణరావు అన్నారు. మండల తహసిల్దార్ కార్యా లయంలో మంగళవారం గ్రామ సచి వాలయాల సర్వేయర్లతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతగా 13 గ్రామా లు, రెండవ విడత 30 గ్రామాల్లో భూముల రీ సర్వే జరుగుతుంద న్నారు. రీసర్వే పూర్తయిన గ్రామాల వివరాలను గ్రామ సచివాలయాలకు సంబంధించిన సర్వేయర్ లు నమో దు చేయాలన్నారు. గతంలో 317 గ్రామాల్లో భూముల రీ సర్వే నిర్వ హించడం జరిగిందన్నారు. అదే విధంగా రెవిన్యూ రికార్డులు క్షేత్ర స్థాయిలో సక్రమంగా ఉన్నట్లయితే తప్పిదాలు జరగడానికి అవకాశాలు ఉండవని ఈసందర్భంగా సర్వే అధి కారి లక్ష్మణరావు వెల్లడించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సర్వే ఇన్స్పెక్టర్ చిరంజీవి, మండల ఉప తహసిల్దార్ మర్రాపు రాజేంద్ర, మండ ల సర్వేయర్ పి గాంధీ, గ్రామ సచి వాలయ సర్వేయర్లు స్వామి,తది తరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా



**చీపురుపల్లి జూన్ 17 మేజర్ న్యూస్:** రోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యం పదిలంగా ఉంటుందని యోగా గురువు జి సుజాత అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా నిత్యం యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించుకోగలరని వివరించారు. సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులతో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో ఐ సురేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, మండల పరిషత్ సిబ్బంది, యోగ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం.. పాల్గొన్న పెన్షనర్లు



**బొబ్బిలి, జూన్ 17, మేజర్ న్యూస్:** బొబ్బిలి లో పెన్షనర్స్ అసోసియేషన్ హాల్ నందు మంగళవారం వయోవృద్ధులకు విభిన్న ప్రతిభావంతులకు యోగ యొక్క ఆవశ్యకత సంబంధిత ఆయుష్ విభాగము మరియు స్థానిక ఎంపీడీవో పి. రవికుమార్ మాట్లాడారు. అలాగే యోగాంధ్ర శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా మండలంలో అందరూ సీనియర్ సిటిజన్స్, విభిన్న ప్రతిభావంతులతో యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. సదరు కార్యక్రమంనకు డిడిఓ ఎం. కిరణ్ కుమార్ డిప్యూటీ ఎంపీడీవో అల్లు భాస్కరరావు, ఆయుష్ డాక్టర్ కనక లక్ష్మి, హెూమియో డాక్టర్ సుహారిక ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం శ్రీ రౌతు రామ్మూర్తి నాయుడు రిటైర్డ్ ఎంప్లాయ్ వారి అధ్యక్షతన పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, బూట్లు పంపిణీ



**బొబ్బిలి, జూన్ 17, మేజర్ న్యూస్:** మండలంలోని జగన్నాథపురం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందిన బ్యాగులు, పుస్తకాలు, షూస్ మరియు బెల్టులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి బొద్దల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు రౌతు తిరుపతిరావు పాల్గొని తమ చేతుల మీదుగా విద్యార్థులకి సామగ్రిని అందించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, వార్డు మెంబర్ మంగమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆనందంగా ఈ సామగ్రిని స్వీకరించారు. గ్రామంలో విద్యా రంగ అభివృద్ధి కోసం గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు చేస్తున్న కృషి అభినందనీయమని ఉపాధ్యాయులు తెలిపారు.

## మహిళల కుట్టు మిషన్ శిక్షణకు విశేష స్పందన



**లక్కవరపుకోట, జూన్ 17, మేజర్ న్యూస్:** లక్కవరపుకోట మండల కేంద్రంలో వెనకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది మహిళా సమాఖ్య భవన సముదాయం వెనుక నిర్వహిస్తున్న శిక్షణలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు రోజుకు 130 మంది మహిళలు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని బట్టలు ఏ విధంగా కుట్టాలో నేర్చుకుంటున్నారు ఈ కేంద్రంలో ఇన్స్ట్రక్టర్గా నియమించిన గౌరీ మహిళలకు కుట్లు ఎలా వేయాలి బట్టను ఎలా కత్తిరించి దాన్ని ఏ విధంగా కుడితే ఒక మంచి వస్త్రంగా తయారవుతుందో విపులంగావివరిస్తూ వారిలో నైపుణ్యం పెరిగేలా కృషి చేస్తున్నారు మూడు నెలల సమయం ఈ శిక్షణకు కేటాయించగా ఇప్పటికే నెల 15 రోజులు గడిచిందని ఇప్పటివరకు శిక్షణ లో క్షన్ పాల్గొన్న వారందరూ చక్కగా బట్టలు ఎలా కుట్టాలో అనే విషయాన్ని నేర్చుకుంటున్నారని చాలామంది కొన్ని గౌన్లు డ్రెస్సులు కుట్టి తమ నైపుణ్యాన్ని చూపిస్తున్నారని గౌరీ తెలిపారు ఈ శిక్షణ వలన తమలో ఆత్మ స్థైర్యం పెరిగిందని ఇంటి వద్ద ఉపాధి పొందగలమనే దేమా వచ్చిందని సెక్షన్ లో పాల్గొన్న మహిళలు తెలిపారు ఈ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కుట్టు మిషన్ తో పాటు సర్టిఫికెట్ ఇస్తారని దీని ద్వారా ప్రభుత్వ పథకాలకు లేదా లోన్లకు అర్హత పొందుతారని ట్రైనింగ్ కోఆర్డినేటర్ తెలిపారు ఉదయం సాయంత్రం బ్యాచ్విలు గా విడగొట్టి ఒక్కొక్కరికి నాలుగు గంటల పాటు రోజుకి శిక్షణ ఇస్తున్నామని వారు తెలిపారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**సీతానగరం, జూన్ 17 మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు మండలంలో బూర్జ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 24 గంటల విద్యుత్ సరఫరా కు సంబంధించి పనులు నిర్వహించేందుకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. పణీ కిరణ్ కుమార్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రకటన సారాంశం మేరకు బూర్జ విద్యుత్ సబ్టేషన్ పరిధిలో గ్రామాల కు గురువారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు వినియోగ దారులు ఈవిషయ%శీ%ను గమనిం చాలని ఆయన కోరారు.

## రాయితీపై పంపిణీ చేస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోండి



**చింతపల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్:** వరి విత్తనాలను గిరి రైతులు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. మండలంలోని చింతపల్లి పంచాయతీ పరిధిలో గల (సచివాలయం - 2) చిన్న గెడ్డ గ్రామంలో మంగళ వారం కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వ హించిన విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె గిరి రైతులకు 90 శాతం రాయితీ పై వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ 90% రాయితీపై వరి విత్తనాలను పంపిణీ చేయడం ఆనంద దాయ కమన్నారు. వీటిని గిరి రైతులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ కార్య క్రమం లో కూటమి పార్టీలకు చెందిన నాయ కులు తెదేపా గ్రామ కమిటీ అధ్య క్షుడు రీమల ఆనంద రావు, జనసేన మండల ఉపాధ్య క్షులు కిముడు కృష్ణమూర్తి (పండు), ముర్ల భాస్కర్ రావు, సీనియర్ నాయకులు మర్రి మంగ్లా, గోవిందు, కొర్ర రఘు, వార్డ్ మెంబర్ లు సచివాల యం సిబ్బంది , అధిక సంఖ్య లో గిరి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు అరకులోయకు పిసిసి చీఫ్ షర్మిలరెడ్డి రాక



**అరకులోయ, జూన్ 17,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (పిసిసి) అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలరెడ్డి అరకు లోయకు ఈనెల 18వ తేదీ బుధవారం విచ్చేస్తున్నట్లు ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట. శాంతకుమారి తెలిపారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో భాగంగా ఆమె ఇక్కడికి వస్తున్నారన్నారు.జాతీయ కాంగ్రెస్ పార్టీని గిరిజన ప్రాంతంలో బలోపేతం చేసేందుకు గాను ఏజెన్సీలో తమ నాయకురాలు విస్తృతంగా పర్యటించనున్నట్లు ఆమె చెప్పారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో అరకులోయ నియోజకవర్గమంతటా పర్యటించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన ఆమె మరో మారు పార్టీ పటిష్ఠత కోసం ఈ ప్రాంతంలో పర్యటించేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని ఆమె తెలిపారు.ఈ పర్యటనను పురస్కరించుకొని స్థానిక పర్యాటకాభివృద్ధి సంస్థ హరిత వేలి రిసార్ట్ ప్రాంగణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పిసిసి చీఫ్ షర్మిలరెడ్డి ప్రత్యేకంగా సమావేశం అవుతున్నారని ఆమె చెప్పారు.సమావేశంలో గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలను ఆమె కోరనున్నారన్నారు.ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలరెడ్డి పర్యటనతో పాటు ప్రత్యేక సమావేశాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాలకు హాజరుకావాలని పాచిపెంట. శాంతకుమారి విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

### ఎంపీడీవో ప్రేమ్ సాగర్



**దుంబ్రిగుడ, జూన్ 17, మేజంన్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం సర్వసభ్య సమా వేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో మండల ఎంపీపీ ఈశ్వరి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అన్నారు. ఈ సమావేశానికి మండల ఎంపిటిసిలు, సర్పంచులు ఆయా శాఖ అధికారులు విధిగా హాజరుకావాలని ఆయన సూచించారు.

## అడప వలస గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుని నియమించాలి

### గిరిజన సంఘం డిమాండ్



**దుంబ్రిగుడ, జూన్ 17, మేజంన్యూస్:** మండలంలోని సాగర పంచాయితీ అడప వలస గ్రామంలో ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయుని తక్షణమే నియమించాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి. సూర్యనారాయణ మాట్లాడుతూ పాఠశాల పున :ప్రారంభమై సుమారు వారం రోజులు అయినప్పటికీ అడప వలస గ్రామంలో ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయుని నియమించకపోవడం చాలా దారుణం అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని చెప్పారు. ఈ విషయంపై కిలో కూడా ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు నాగేశ్వరరావు పాఠశాల లోసందర్శించి అడప వలస గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుని నియమిం చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగిందన్నారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రామ్మూర్తి, ఈశ్వరి, కాసులమ్మ, కుమారి, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## యోగ మానవునికి ఎంతో అవసరం

### మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్




**దుంబ్రిగుడ, జూన్ 17, మేజంన్యూస్:** యోగ మానవునికి ఎంతో అవసరమని, యోగతో మానసిక ఉల్లాసమని మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్ అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న ప్రపంచంలో పేరుగాంచిన ప్రముఖ పర్యటక కేంద్రమైన చాపరాయి జల విహారిలో యోగాంధ్ర కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆయన మాటా డుతూ యోగతో అనేక ఉపయోగాలు ఉంటాయన్నారు. మానవ శరీరంలో ప్రతి భాగానికి సంబంధించి యోగ ద్వారా అనేక భంగిమలు ఉంటాయ న్నారు. యోగ మానవునికి ఎంతో అవసరం అన్నారు. యోగతో శరీరం దృఢత్వం తో పాటు అందాన్ని కూడా ఇస్తుందన్నారు. ప్రతిరోజు తెల్లవారు జామున యోగ చేయటం వల్ల ప్రతి మనిషికి ప్రశాంతత కలగజేస్తుందని చెప్పారు. యోగ ద్వారా జ్ఞాపక శక్తి కూడా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ రావు, మాజీ అధ్యక్షులు సుబ్బారావు, మండల నాయకులు, వివిధ శాఖ అధికారులు, చాపరాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విత్తన శుద్ధి, ఎత్తు మడులు పసుపు సాగుకు అనుకూలం



**చింతపల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్:** విత్తనశుద్ధి, ఎత్తు మడులలో పసుపు సాగు చేసుకోవడం వలన దుంప కుళ్ళు రాకుండా అధిక దిగుబడు లు సాధించవచ్చునని ఐ సి ఏ ఆర్, ఐ ఐ ఎస్ ఆర్ ప్రాజెక్టు కో- ఆర్డినేటర్ డాక్టర్ డి ప్రసాద్ అన్నారు. స్థానిక ఉద్యాన పరిశోధనా స్థానంలో మంగళవారం ఆ పరిశోధనా స్థానం సైంటిస్ట్ చెట్టి బిందు ఆధ్వర్యంలో పసుపు పండించే రైతులకు సాగు మెలకువలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన పసుపు సాగు చేసే రైతులను ఉద్దే శించి మాట్లాడుతూ పసుపు సాగు లో విత్తనశు ద్ధి చేసుకోవడం, ఎత్తు మడుల్లో వేసుకోవడం వల్ల దుంప కుళ్ళు రాకుండా చూసుకోవచ్చు నని, అదే క్రమంలో అధిక దిగుబడి సాధించడానికి అవకాశం ఉంటుం దన్నారు. పసుపు లో అభివృద్ధి పరిచిన రకాలు, సాగు మెలకువలు పాటించడం వల్ల నాణ్యమైన పసు పు పండించ వచ్చునని సూచిం చారు. అనంతరం గెంజిగెడ్డ, వీ కొత్తూరు, గ్రామాలలోని పసుపు, మిరియాలు తోటలను సందర్శించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారికి సలహాలు, సూచనలు చేయడంతో పాటు రైతులకు టార్పాలిన్లు, వేప పిండి పంపిణీ చేశారు. ఐఐఎస్ఆర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ లిజో థామస్, సైంటిస్ట్ డాక్టర్ నిస్సార్, వి సి ఎఫ్ టాటా ట్రస్ట్ ప్రాజెక్టు కో- ఆర్డినేటర్ డాక్టర్ అప్పలరాజు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## గ్రంథాలయాన్ని సందర్శించిన గ్రంథాలయ శాఖ అధికారి




**కశింకోట, జూన్ 17, మేజర్‌న్యూస్:** మండలంలోని తాళ్లపాలెం గ్రంథాలయాన్ని అనకాపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. కుమార్ రాజా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో గల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని డిపాజిట్ సభ్యులను ఎక్కువ మందిని చేర్పించాలని గ్రంథాలయ అధికారికి సూచించారు. అనంతరం ఇటీవల వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. గ్రంథాలయ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపాలెం గ్రంథాలయ అధికారి కే. జగన్నాధ రావు పాల్గొన్నారు.


## యోగాను విజయవంతం చేయండి

### టిడిపి నాయకులు బంటుపల్లి శ్రీనివాసరావు




**ఆనందపురం, జూన్ 17, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగ డే దినోత్సవాన్ని భీమిలి నియోజకవర్గం లో ఉన్న కూటమి నాయకులందరూ విజయవంతం చేయాలని, తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గం నాయకులు బంటుపల్లి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీన విశాఖ సాగర తీరాన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నా సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, విదేశీ ప్రతినిధులు పలువురు హాజరవుతున్న నేపథ్యంలో భారీగా అందరూ తరలివచ్చి విశాఖ లో జరుగుతున్న సభను విజయవంతం చేయాలని, యోగా మనలో ఆరోగ్యాన్ని మనోబలాన్ని పెంచే ఒక గొప్ప ప్రక్రియగా భావించాలని, ప్రతి ఒక్కరూ సభకు విచ్చేసి విజయవంతం చేయాలని బంటుపల్లి. శ్రీనివాసరావు తెలిపారు.

## అంగన్‌వాడీలో కుళ్లిన గుడ్లు పంపిణీ



**పాతపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** మహిళలు, పిల్లలు ఆరోగ్యంగా ఉండాలనేది అంగన్‌వాడీ సెంటర్ల టార్గెట్. ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్, బాలామృతం, ఆరోగ్యలక్ష్మి , హెల్త్ చెకప్ వంటి చాలా ప్రాజెక్టులు ఈ సెంటర్ల కిందికే వస్తాయి. మహిళ గర్భవతి అయినప్పటి నుంచి చిన్నారులు పెద్దయ్యేవరకు వారి సంరక్షణ బాధ్యతలు అంగన్‌వాడీలదే. అలాంటి సెంటర్లు అబాసుపాలవుతున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందని ద్రాక్షలాగే మారింది. ప్రతీ ఒక్కరికి పౌష్టికాహారం అందించాలని, ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావొద్దనే లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీలను బలోపేతం చేస్తూ వస్తోంది. కానీ పాతపట్నం మండలంలో ఆ పరిస్థితి కనిపించడంలేదు. పాతపట్నం మండలం ప్రహరాజపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో కుళ్లిన కోడిగుడ్లు పంపిణీ చేస్తున్నారని గర్భిణీ స్త్రీలు, బాలింతలు అంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఇటీవల బాలింతలకు కోడి గుడ్లను పంపిణీ చేశారు. వాటిని ఇంటి వద్ద ఉడకబెడుతుండగా దుర్వాసన రావడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ ఇదే అంగన్‌వాడీలో ఇలానే జరిగిందని అంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## కూటమి ఏడాది పాలనపై ధ్వజం



**నందిగాం, జూన్ 17, మేజర్‌న్యూస్:** హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ అరాచకాలు, కక్షలు, దాడులు, కేసులు, రెడబుక్ రాజ్యాంగం అమలు టెక్కలి లో అచ్చన్నాయుడు నియంత పాలన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై వైఎస్ఆర్సీపీ టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జ్ పేరాడ తిలక్ ధ్వజమెత్తారు. సోమవారం నందిగాం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'గత ప్రభుత్వంలో అమ్మవడి పథకం నిధుల నుంచి 2000 రూపాయలు పాఠశాల లకు కేటాయిస్తే ఆ నిధులు జగన్మోహన్ రెడ్డి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించిన లోకేష్ ఇప్పుడు తల్లికి వందనం పేరుతో ఇస్తున్న నిధుల్లో 2000 ఎందుకు ఇవ్వడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలు అమలు చేశామని , అమలు చేయలేదని ఎవరైనా ప్రచారం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. రైతు భరోసా, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు సౌకర్యం, 15 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు 1500 రూపాయలు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయలేక కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ కు తెరతీసి వైఎస్ఆర్సిపి పై అసత్య ఆరోపణలు చేయడం తగదు. రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం అమలు చేస్తూ అరాచకాలు అన్యాయాలు దాడులు కేసులతో రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తూ వ్యక్తిగత దాడులకు పాల్పడుతున్నారు. విద్యుత్ ఛార్జీల పేరుతో ప్రజల నుంచి 15 వేల కోట్ల రూపాయలు వసూళ్లు చేపడుతూ ప్రజలను నెట్టేట ముంచారు . టెక్కలిలో అచ్చన్నాయుడు నియంత పాలన సాగిస్తూ పోలీసులు అధికారులతో వైఎస్ఆర్సిపి సానుభూతిపరులపై అక్రమ కేసులు బనాఇస్తూ అణచివేతలకు పాల్పడుతున్నారు. టెక్కలి నియోజకవర్గం లో ఒకే సామాజిక వర్గం అధికారులతో పాలన సాగిస్తున్న అచ్చన్నాయు మిగతా సామాజిక వర్గాలకు అన్యాయం చేస్తున్నారు. అచ్చన్నాయుడు ప్రోత్సాహంతో రౌడీ షీటర్లు, గంజాయి స్మగ్లర్లు, మద్యం సిండికేట్లు టెక్కలిని తమ గుప్పెట్లో పెట్టుకొని వ్యాపారస్తులకు ఉద్యోగులకు భయాందోళన గురి చేస్తున్నారు. టెక్కలి నియోజకవర్గంలో ఒక సామాజిక వర్గానికి చెందిన వైసిపి నాయకుల వ్యాపారాలను లక్ష్యంగా చేసుకొని క్రషర్లను ,గ్రానైట్లను మూయించి వేశారు. కూటమి నాయకులు టెక్కలి లో మైనింగ్, ఇసుక ,మద్యం అక్రమ వ్యాపారాలు చేస్తూ ప్రభుత్వ ధనాన్ని దోచుకుంటున్నారు. ఈ విలేకరుల సమావేశంలో టెక్కలి నియోజకవర్గం చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు వెన్నుపోటు



**కోటబొమ్మాళి, జూన్ 17, మేజర్‌న్యూస్:** గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి నేతలు సూపర్ సిక్స్‌తో పాటు 180కి పైగా హామీలిచ్చి ప్రజలను వెన్నుపోటు పొడిచారని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జిల్లా వైఎస్సాఆర్‌సీపీ ఉపాధ్యాక్షుడు అన్నెపు రామారావులు అన్నారు. మండలం కొత్తపేట గ్రామంలోని వైసీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది పాలనపై వైకాపా పార్టీ రూపొందించిన 'జగన్ అంటే నమ్మకం..చంద్రబాబు అంటే మోసం' పుస్తకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ఏడాది పాలనలో ఎలాంటి అభివృద్ధి చేయకపోగా, వారు చేసిన మోసాలను, అరాచకాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టారని అన్నారు. టీడీపీ పాలనంతా విధ్వంసమేనని ధ్వజమెత్తారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, దీనికి సంబంధించిన వాస్తవాలు, ఆధారాలతో ఈ పుస్తకం రూపొందిందని తెలిపారు. మోసపు హామీలు, అబద్దపు మాటలతో మభ్యపెట్టి రాష్ట్ర ప్రజలకు ఏవిధంగా వెన్నుపోటు పొడిచారో ఈ పుస్తకంలో వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, దుక్క రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పందుల సంచారం పై కదిలిని యంత్రాంగం..

**- పట్టణంలో పందులు సంచరిస్తే కఠిన చర్యలు.**

**- పెంపకం దారులను హెచ్చరించిన ఈవో**



**నరసన్నపేట, జూన్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో పందుల సంచారము ఎక్కువగా ఉందని పట్టణవాసుల ఫిర్యాదు మేరకు గ్రామపంచాయతీ అధికారుల స్పందించారు. పందుల పెంపకం దారులను పిలిపించి పట్టణ పరిసర ప్రాంతాల్లో పందులను పెంచినా, సంచరించినట్లు గమనించిన గ్రామపంచాయతీ కఠిన చర్యలు చేపడుతుందని, 5000 రూపాయలు జరిమానా విధిస్తామని ఈవో పి ద్రాక్షయిణి హెచ్చరించారు. నరసన్నపేట పట్టణంలోని పందుల పెంపకం దారులందరూ పట్టణ వాసులకు ఇబ్బందులు కలగకుండా పందుల పెంపకాన్ని నిలుపుదల చేస్తామని, ఇప్పటివరకు ఉన్న పందులను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని, భవిష్యత్తులో నరసన్నపేట పట్టణ ప్రాంతంలో పందులు పెంపకం నిర్వహించమని, గ్రామపంచాయతీ నిబంధన మేరకు నడుచుకుంటామని ఈవో వద్ద హామీ ఇచ్చారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జిల్లా చైర్మన్‌గా మణికంఠ



**కోటబొమ్మాళి, జూన్ 17, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ చైర్మన్ గా తంగుడు మణికంఠ నియామిస్తూ ఆ సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ మహతాబ్ రాయ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జిల్లా చైర్మన్‌గా ఎన్నికైన తంగుడు మణికంఠకు ఆల్ ఇండియా ఇంచార్జ్ సర్వేందర్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఇతర సభ్యులు అందరు అభినందనలు తెలిపారు. అలాగే కోటబొమ్మాళి వైశ్య సంఘ నాయకులు తంగుడే మణికంఠకు అభినందనలు తెలిపారు.

## సంక్షేమం ఓర్వలేక విషం చిమ్ముతున్న వైసీపీ

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, జూన్ 17, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం లో అందజేస్తున్న సంక్షేమ పథకాలు చూసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విషం చిమ్ముతున్నారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మండి పడ్డారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ ప్రతి తల్లి సంతోషంగా ఉండేలా తల్లికి "వందనం" అమలు చేస్తున్న మంత్రి నారా లోకేష్ ,ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద రూ.15 వేలు ఇస్తుంటే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారు. రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారు.దమ్ముంటే రుజువు చేయండి.ఆధారాలు లేని ఆరోపణలు చేయడమే వైసీపీ నేతల పని.కనీసం తల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్ రెడ్డి నేడు తల్లికి వందనం గురించి మాట్లాడడం సిగ్గుచేటు.వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారు. అంటే రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా? తాడేపల్లి ప్యాలెస్కు చేరాయా? జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుంది. ఇచ్చిన మాటను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నిలబెట్టుకున్నారు. ప్రతి విద్యార్థికి తల్లికి వందనం వర్తింపు అవ్వాలని నారా లోకేష్ కృషి చేస్తుంటే బులుగు ముఠా విష ప్రచారం చేస్తుంది. నేడు విద్యార్థుల తల్లుల ముఖాలు చిరునవ్వుతో వెలుగుతుందంటే కారణం నారా లోకేష్ అని వారి ముఖాలు ఆనందంతో వెలిగిపోవడం చూసి ఓర్వలేకే ఈ తప్పుడు రాతలు, తప్పుడు వార్తలు ప్రచారం చేస్తుంది ఈ ముఠా, పిల్లల స్కూలు ఫీజు కోసం అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా నారా లోకేష్ తల్లికి వందనం కార్యక్రమాన్ని తల్లులకు అందిస్తున్నారు. కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పారదర్శకంగా అమలు 67 లక్షల మంది విద్యార్థుల తల్లులకు వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం. ఇందుకోసం రూ.8,700 కోట్లు విడుదల చేశాం. పాఠశాలలు తెరిచేలోగా పథకం అమలు చేస్తామని మాట ఇచ్చాం... దానిని నిలబెట్టుకున్నాం. 1వ తరగతిలోనూ, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లోనూ చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం అమలు చేస్తాం. వీరు సుమారు 11 లక్షల మంది వరకు ఉన్నారు. వీరి డేటా అప్లోడ్ కాగానే డబ్బులు వేస్తాం. తల్లి లేని పిల్లలకు... వారి తండ్రికి కానీ,లేదంటే సంరక్షకుల ఖాతాలో కానీ డబ్బులు జమ చేస్తాం. అలాగే అనాథలైన పిల్లలకు జిల్లా కలెక్టర్ నిర్ధారించిన తర్వాత పథకం వర్తింప చేస్తాం. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తాం. లబ్దిపొందే విద్యార్థుల్లో బీసీలు 29.82 లక్షల మంది ఉన్నారు.ఎస్సీ విద్యార్థులు 11.76 లక్షల మంది,ఎస్టీ విద్యార్థులు 4.26 లక్షల మంది,మైనారిటీ విద్యార్థులు 66,500 మంది,ఈడబ్ల్యు ఎస్ విద్యార్థులు 8.44 లక్షల మంది ఉన్నారు.ఒక బిడ్డ ఉన్నా... నలుగురు ఉన్నా... అందరికీ తల్లికి వందనం ఇస్తున్నాం.. తల్లులకు మోసం చేసింది జగన్ కాదా అని అన్నారు. "కేజి నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తాను..ఎంతవరకు చదవుకుంటే అంతవరకు చదివిస్తాను..మేనమామగా చెబుతున్నాను" అని జగన్ రెడ్డి మాటలు చెప్పి బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు చెందిన 12 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసింది మీరు కాదా ? 2019 ఎన్నికల ప్రచారంలో "మీ ఇంట్లో ఇద్దరు పిల్లల్ని బడికి పంపండి ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున ఇస్తాము" అంటూ భారతి రెడ్డి ప్రచారం చేయలేదా? అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబంలో ఒక్క విద్యార్థికే రూ.13 వేలు ఇస్తామంటూ నాలుక మడతబెట్టింది నువ్వు కాదా జగన్ రెడ్డి? పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హత ఉన్న ప్రతి విద్యార్థికీ లబ్ది చేకూరుస్తుంటే బెంగళూరులో కూర్చొని జగన్ రెడ్డి విష ప్రచారం చేస్తున్నాడు. ప్రతి విద్యార్థి చదువుకునేందుకు దోహదపడే విధంగా నేరుగా వారి తల్లి,సంరక్షకుని ఖాతాలో డబ్బులు వేస్తుంటే స్వాగతించకుండా తప్పుడు ప్రచారాలు చేయడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. వైసీపీ హయాంలో ఈ పథకం కోసం కేవలం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే.. కూటమి ప్రభుత్వం రూ.10 వేల కోట్లు మేర ఖర్చు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుంది. విద్యార్థులకు పెట్టే చిక్కీలు, కోడుగుడ్డులు, కందిపప్పులో కూడా కమిషన్లు తీసుకున్న నీచ చరిత్ర మీది.గత ప్రభుత్వంలో అమ్మ ఒడి నిధులు ఎప్పుడు పడతాయా అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వేచి చూసేవారు. నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమయ్యాయంటే విద్యార్థులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్ధమవుతోంది. విద్యార్థులు, వారు తల్లిదండ్రలు సంతోషంగా ఉంటే జగన్ రెడ్డి అండ్ కో మాత్రం కలల్లో నిప్పులు పోసుకుంటున్నారని ఎమ్మెల్యే శిరీష మండి పడ్డారు.

## ఎన్.సి.సిలో నిర్వహించిన పోటీల నందు శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ



**పాయకరావుపేట, జూన్ 17, మేజర్‌న్యూస్:** 6వ ఆంధ్రా ఎన్.సి.సి నావెల్ యూనిట్ వారిచే, సూరంపాలెం నందు ఈ నెల 8 నుండి 17 వరకు జరిగిన వార్షిక శిక్షణా శిబిరంలో నిర్వహించిన పోటీలనందు శ్రీ ప్రకాష్ విద్యార్థులు (ఎల్. సాయి భువనేష్,డి. కృష్ణ సాయితేజ,బి. నరసింహ,కె.కవి వర్ధన్,ఎ.చంద్ర శేఖర్,టి.రామ్ మణికంఠ) తమ ప్రతిభను ప్రదర్శించి వాలీ బాల్ పోటీల నందు మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు.క్యాంప్ కమాండెంట్ కల్నల్ అజయ్ యాదవ్,గ్రూప్ కమాండర్ రితిన్ మోహన్ అగర్వాల్ మరియు ఎస్.ఎం గోవింద్ రావు నాయకత్వంలో నిర్వహించిన శిబిరానికి 10 జూనియర్ డివిజన్, జూనియర్ వింగ్ మరియు 7 సీనియర్ డివిజన్,సీనియర్ వింగ్ లకు చెందిన 478 మంది క్యాడెట్లు ఈ వార్షిక శిక్షణా శిభిరం నందు పాల్గొన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్. వి.కె. నరసింహారావు,సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్,సీనియర్ ప్రిన్సిపల్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి,విద్యార్థులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## మేడివాడ విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు



**రావికమతం, జూన్ 17, మేజర్‌న్యూస్:** మండలంలో మేజర్ పంచాయతీ మేడివాడలో వారం రోజుల్లోగా విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని మాడుగుల సబ్ డివిజన్ ఈపీడీసీఎల్ ఏడి సురేష్ హామీ ఇచ్చారు. మేడివాడలో విద్యుత్ సమస్యలపై నేటి దినపత్రిక సూర్య లో వరుస కథనాలకు స్పందించిన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వాస్తవ పరిస్థితులు తెలుసుకొనుటకు ఏడి సురేష్ ను క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు ఈ మేరకు మేడివాడలో లో ఓల్టేజీ సరఫరా అవుతున్న 4,5,6 వార్డులలో ఆయన మంగళవారం పర్యటించారు. ఇక్కడ 16 కెవి సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని గుర్తించి దీనికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని కూడ ఎంపిక చేశారు. అలాగే గ్రామంలో వివిధ ప్రాంతాలలో శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాలు, కేబుల్ కూడ గుర్తించారు. వీటిని యుద్ధ ప్రాతిపదికన మార్పు చేసేందుకు, కొత్త ట్రాన్స్ఫార్మర్ అమర్చడానికి ప్రతిపాదనలు తయారుచేసి ఆమోదానికి పంపుతున్నామన్నారు. గ్రామ లైన్మెన్ అశోక్ ప్రతిరోజు రాత్రి 9 గంటలకు విద్యుత్ శాఖ కార్యాలయానికి వీడియో కాల్ ద్వారా రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామస్తులు నుంచి విద్యుత్ సరఫరా అవాంతరాలు పరిష్కరించలేదన్న ఫిర్యాదులకు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీనివాసరావు సూపర్ సర్పంచ్ వజ్రపు వెంకట నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు కేజీల గంజాయి స్వాధీనం నలుగు అరెస్ట్



**వి మాడుగుల, జూన్ 17, మేజర్‌న్యూస్:**ఈరోజు మాడుగుల మండలం గరికి బంధ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక స్కార్పియో ఏపీ16 DB 4400 గల వాహనం నంద్యాల జిల్లా చెంత చర్ల ప్రాంతానికి చెందిన నలుగురు వ్యక్తులు అరకు సమీప ప్రాంతం నుండి 6 కేజీల గంజాయి కొనుగోలు చేసి తీసుకుని వస్తుండగా ఆ వ్యక్తులను వాహనాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై జి నారాయణరావు తెలిపారు.

## ఎన్ఆర్ఈజీఎస్ కూలీలకు మజ్జిగ పంపిణీ



**నర్సీపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** ఎన్ఆర్జీఎస్ పథకంలో భాగంగా గబ్బాడ నీలంపేట, రావణాపల్లి రిజర్వాయర్ పరిధిలో కాలువల పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులను ఉపాధి హామీ కూలీలు కొనసాగిస్తున్నారు. ఎండ తీవ్రత మధ్య శ్రమిస్తున్న 300 మంది కూలీలకు రావణాపల్లి రిజర్వాయర్ చైర్మన్ రుత్తల రాజేశ్వరరావు తమ స్వంత ఖర్చుతో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తీవ్రమైన ఎండల్లో కూలీలు పనిచేస్తుండటంతో వారి దాహాన్ని తీర్చేందుకు నా వంతు ప్రయత్నంగా మజ్జిగ పంపిణీ చేపట్టానన్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు రావణాపల్లి రిజర్వాయర్ కెనాల్ ప్రాంతాల్లో చేపట్టిన జంగిల్ క్లియరెన్స్, పూడికతీత పనులు పూర్తిచేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఒకటి మరియు రెండవ వార్డుల టిడిపి ఇంచార్జ్ లాలం మురళీకృష్ణ, 28వ వార్డు కౌన్సిలర్ డబ్బీర్ శ్రీకాంత్, డాబా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసం పుస్తకావిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్



**పరవాడ, జూన్ 17, మేజర్‌న్యూస్:** మండల స్థానిక వై.సి.పి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు ఆధ్వర్యంలో సీ.ఎం చంద్రబాబు ఏడాది పాలనపై పార్టీ రూపొందించిన 'జగన్ అంటే నమ్మకం..చంద్రబాబు అంటే మోసం' పుస్తకాన్ని ముఖ్యఅతిధులు గా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ , రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజుల తో కలిసి మిగిలిన పార్టీ నేతలతో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి నేతలు సూపర్ సిక్స్ తో పాటు 180కి పైగా హామీలిచ్చి ప్రజలను అన్ని విధాలా మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ అన్నారు. కూటమి ఏడాది పాలలో అభివృద్ధి చేయకపోగా,వారు చేసిన మోసాలను,అరాచకాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టారని చెప్పారు.కూటమి ఏడాది పాలనంతా విధ్వంసమేనని ధ్వజమెత్తారు.ఇచ్చిన ఏ ఒక్క హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేయ లేదని విమర్శించారు. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేశారని,దీనికి సంబంధించిన వాస్తవాలు,ఆధారాలతో ఈ పుస్తకం రూపొందిందని చెప్పారు.మోసపు హామీలు, అబద్దపు మాటలతో మభ్యపెట్టి రాష్ట్ర ప్రజలకు ఏవిధంగా వెన్నుపోటు పొడిచారో ఈ పుస్తకంలో వివరించారని తెలిపారు.మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం అంటున్నారని, దీనిలో చంద్రబాబు ఎన్ని మతలబులు పెడతారో వేచి చూడాలని అన్నారు.ఏ మెలికా పెట్టకుండా ఆయన ఏ ఒక్క పథకమూ అమలు చేయరని మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఎద్దేవా చేశారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పి,ఒక్కటి మాత్రమే ఇచ్చారని అన్నారు.గత ఏడాది ఇవ్వాల్సిన మరో రెండు సిలిండర్లు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు.18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలకు ప్రతి నెలా రూ.1,500 ఇస్తామన్న హామీ కూడా అమలు చేయ లేదన్నారు. రైతు భరోసా, నిరుద్యోగ భృతి వంటి హామీలను పక్కన పెట్టారన్నారు. గత ఏడాది ఎగ్గొట్టిన తల్లికి వందనం, రైతు భరోసా వంటివి కూడా చెల్లించాలని డిమాండ్ చేశాడు.లేకుంటే ప్రజల తరపున పోరాడతామని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు చుక్క రాము నాయుడు, పెందుర్తి నియోజకవర్గ బూత్ కన్వీనర్ అధ్యక్షుడు వెన్నెల సన్యాసిరావు, వెన్నెల పాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రాపు వరలక్ష్మి సీతారామయ్య, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, యువజన విభాగం అధ్యక్షుడు బండారు శ్రవణ్, మాజీ ఎంపీటీసీ కావలి రాజు, వై.సి.పి నాయకులు పైల సత్యనారాయణ (బొబ్బిలి), కావలి వాసు, బొద్దపు చిన్నారవు,మడక సూరిబాబు,డెక్క శ్రీనివాసరావు,కృష్ణం నాయుడు, ఉమ మహేశ్వరి, కీర్తన, వినోద్, జగదీష్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యోగ పై అవగాహన కార్యక్రమం



**భీమునిపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బిల్లలమెట్ట కాలనీలో యోగ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సురేఖ గారు మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నం ఆర్కే బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు సుమారు ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్నారని మన ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు యావత్ ప్రజా నీకం ఈ యోగా కార్యక్రమంలో పాల్గొని యోగ పట్ల అవగాహన పొంది ప్రపంచస్థాయి గుర్తింపు పొందేలా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దుతారని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్సిసి కేర్ టేకర్, వ్యాయామ విద్యా విభాగం అధిపతి, అధ్యాపక బృందం బోధన సిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ముద్దాయి రిమాండ్..



**నరసన్నపేట, జూన్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం తెలగ వీధికి చెందిన గొరిజిల్లి శేఖర్ గృహంలో దొంగతనం జరిగిన విషయం పాఠకులకు విధితమే. ఈ కేసులో ముద్దాయిగా గుర్తించబడిన మతాల వెంకటరమణ, (వయస్సు 26)ను బాలసీమ గ్రామం వద్ద 16వ తేదీ మధ్యాహ్నం నరసన్నపేట పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్సై దుర్గా ప్రసాద్ తెలియజేశారు. సుందరాపురం గ్రామానికి చెందిన వెంకటరమణ వద్ద చోరీకి గురైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలియ జేశారు. ముద్దాయిని నరసన్నపేట న్యాయస్థానం న్యాయమూర్తి ముందు హాజరపరచగా జూలై 1 వరకు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలియజేశారు.

## కొత్తూరు మండల సారధిగా ఆగతముడి



**కొత్తూరు, జూన్ 17, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయం లో ఐదు మండలాలకు సంస్థాగత కమిటీలు నియామకం చేపట్టారు. కొత్తూరు మండల దేశం పార్టీ అధ్యక్షునిగా ఆగతముడి మాధవరావు ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. ప్రధాన కార్యదర్శి గా అరుబోలు దశరద రావును ఎంపిక చేశారు. ఈ నియామకం ఏకగ్రీవంగా జరిగింది.

## పట్టణ రోడ్డు డివైడర్.. ప్రచారాల అడ్డా...

**- పంచాయితీ ఆదాయానికి గండి**

**- పట్టించుకోని అధికారులు**



**నరసన్నపేట, జూన్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ప్రధాన రహదారి నడుమ ఏర్పరిచిన డివైడర్ వ్యాపార రాజకీయ ప్రకటనలకు అడ్డాగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన కూడలి వద్ద కూడా ఇరువైపులా కనిపించకుండా ప్రచార హొర్డింగులు ఏర్పాటు చేయడం వల్ల పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయని పట్టణవాసులు వాపోతున్నారు. గ్రామపంచాయతీ ఆదాయం కోసం కొన్ని వ్యాపార సంస్థలకు గతంలో ప్రచార హొర్డింగ్ ల నిర్వహణ కోసం అనుమతులు మంజూరు చేయడం జరిగింది. కానీ అనుమతుల సమయం మీరిన తర్వాత అప్పటి అనుమతులతో నేడు హొర్డింగ్లు ఏర్పాటుకు గ్రామపంచాయతీ పెద్దలు సహకరించారని విశ్వసనీయ సమాచారం. ఒకటి రెండు సంస్థలకే అనుమతులు ఇచ్చిన గ్రామపంచాయతీ, మిగతావారు ఏర్పాటు చేసిన హొర్డింగులను తొలగించడంలో ఎందుకు తాత్సారం చేస్తుందని పట్టణ వాసుల ప్రశ్నిస్తున్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పల్లిపేట జంక్షన్ వరకు డివైడర్ ఖాళీ లేకుండా ప్రచార హొర్డింగ్లతో నింపేస్తున్నారు. కనీసం గ్రామపంచాయతీ అధికారులు గానీ, సిబ్బంది గానీ వాటిని తొలగించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని, ప్రచారం కోసం డివైడర్ స్థలాన్ని ఉపయోగించుకున్న వారి నుండి అపరాధ రుసుముల విధించడం లేదని, నోటీసులు కూడా అందజేయడంలో కనీస శ్రద్ధ చూపకపోవడం వల్ల గ్రామపంచాయతీ ఆదాయానికి భారీగా నష్టం వాటిల్లుతుందని పట్టణానికి చెందిన పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ప్రచార హొర్డింగులు ఏర్పాటు పై ఖచ్చితమైన నియమావళి రూపొందించి గ్రామపంచాయతీ ఆదాయానికి గండి పడకుండా చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నందిగాం లో వెన్నుపోటు పుస్తకావిష్కరణ



**నందిగాం, జూన్ 17, మేజర్‌న్యూస్:** బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలో ప్రజలకు వెన్నుపోటు పొడిచి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న చంద్రబాబు నాయుడు పాలనపై వెన్నుపోటు పుస్తకాన్ని నందిగాం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నందిగాం మండల వైఎస్ఆర్సీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు తమిరి ఫల్గుణరావు తదితరులు మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు చేస్తున్న అరాచకాలు, ఏడాది పాలనలో చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు చిన్ని జోగారావు యాదవ్,సర్పంచులు జడ్యాడ జయరాం, పోలాకి మోహనరావు, తమిరి రాజు,బొమ్మాళి గన్నయ్య, కవిటి ఎర్రన్న,కింతల శేషగిరి,ఎంపీటీసీ సభ్యులు అంబోడి విష్ణు,వైఎస్ఆర్సీపీ నాయకులు కణితి గిరి,కురమాన ఉత్తంకుమార్, రాజు, తాత బాబు,మురపాక జంగాలు,బాబ్జి, త్రివేణి, నాగభూషణ్, ధనుంజయ,చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## టెక్కలిలో వెన్నుపోటు పుస్తకావిష్కరణ



**టెక్కలి, జూన్ 17, మేజర్‌న్యూస్:** బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలో ప్రజలకు వెన్నుపోటు పొడిచి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న చంద్రబాబు నాయుడు పాలనపై వెన్నుపోటు పుస్తకాన్నిలి టెక్కలి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆట్ల.సరోజినమ్మ మరియు జిల్లా పార్టీ అధికార ప్రతినిధి సత్తారు సత్యం తదితరులు మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు చేస్తున్న అరాచకాలు, ఏడాది పాలనలో చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో టెక్కలి టౌన్ అధ్యక్షులు తమ్మన్న గారి కిరణ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జీవన్, నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆట్ల.రాహుల్ కుమార్, ఎంపీటీసీ లు కుర్మారావు, ఎంపీటీసీ ప్రతినిధులు బెండి.ఉదయ్,అనంతయ్య, చందర్రావు,సర్పంచులు వాన.తవిటయ్య,తుంటు.మల్లన్న,రాజేశ్ ఉప సర్పంచులు గండి.అప్పలరెడ్డి, ఉమాపతి,కామన్న, వార్డు సభ్యులు పిత.రమణ బాబు,దాడి.ధర్మారావు,కుశుడు,పార్టీలో గల వివిధ హొదాలలో గల నాయకులు తమ్మయ్య,జగదీష్,మదీన్ శ్యామలరావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత నేత్ర వైద్య శిబిరం



**పలాస, జూన్ 17, మేజర్‌న్యూస్:** జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, వైజాగ్ వారి సహకారంతో పలాస శ్రీ సత్య సాయి మందిరం లో మంగళవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్య బృందం మరియు నేత్ర వైద్య అధికారి రోణంకి వెంకటరమణ కంటి పరీక్షలు నిర్వహించారు. 105 మందికి కంటి పరీక్షలు జరుపగా,55 మంది కంటి శుక్లం ల ఆపరేషన్ కు రెఫెర్ చేసారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి కన్వీనర్ ఇప్పిలి తిరుమల రావు,కార్యవవర్గ సభ్యులు,శంకర్ ఫౌండేషన్ నేత్రవైద్య బృందం,ఆప్తాల్మిక్ వివేకవర్మ, క్యాంపు మేనేజర్ కె ఏ రాజు, కో ఆర్డినేటర్ సాయికుమార్ పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలు



**కోటబొమ్మాళి, జూన్ 17, మేజర్‌న్యూస్:** ఉద్యాన పంటలు ద్వారా రైతులకు ఎకరానికి తక్కువ ఖర్చుతో అధిక నికర ఆదాయం పొందవచ్చునని ఉద్యానవన శాఖాధికారి కె. సునీత తెలిపారు. అమె మంగళవారం స్థానిక వ్యవసాయశాఖాధికారి ఎన్. గోవిందరావుతో కలిసి మండలంలోగల చిట్టేవలస గ్రామంలో పంట మార్పిడిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యాన పంటల్కైన రియల్‌పాయ్, మామిడి, జీడిమామిడి, కొబ్బరి, మునగ, బొప్పాయి, డ్రాగన్‌ఫ్రూట్, శాశ్వత పందిళ్లపై కూరగాయల సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక లాబాలు పొందవచ్చునని రైతులకు వివరించారు. అలాగే ప్రభుత్వం ఉద్యాన పంటలు సాగుకు రాయితీలను అందించటం జరుగుతుందని, ఎకరాలో పాయాయిల్ సాగు కొరకు రైతులకు ఉచితంగా మొక్కలు, ఎరువులులతో పాటు యాజమాన్యం కొరకు రూ. 2100 డబ్బులు ఇస్తుందన్నారు. మామిడి సాగుకు మొదటి సంవత్సరం హెక్టారుకు రూ. 30వేలు, రెండవ సంవత్సం రూ. 20వేలు రాయితీ ఇవ్వడం జరుగుతుందని, జీడి మామిడికి రెండు సంవత్సరాల సాగుకు రూ. 30వేలు రాయితీ ఇవ్వడం జరుగుతుందని, శాశ్వత పందిరి వేసుకొని కూరగాయలు సాగు చేయటకు ఎకరానికి లక్షరూపాయిలు రాయితీ ఇవ్వడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు శక్తి యాప్ గురించి విస్తృతంగా అవగాహన

**మహిళ ఎస్సై చంద్రకళ**




**శ్రీకాకుళం, జూన్ 17, మేజర్‌న్యూస్:** మహిళల భద్రతకు శక్తి యాప్ ఓ రక్షణ కవచం అని,శక్తి యాప్, మహిళల భద్రత గురించి విద్యార్థులకు శక్తి పోలీసు బృందం ఎస్సై చంద్రకళ అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సబ్ పట్టణ పరిధిలో స్థానిక మహిళ జూనియర్ కళాశాలలో ఎస్సై చంద్రకళ తన శక్తి టీమ్ సిబ్బంది శక్తి యాప్ తో మహిళలు, విద్యార్థులు కు రక్షణ భద్రత ఉంటుందని కావున ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ కావాలని శక్తి బృందాలు మహిళలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శక్తి యాప్ యొక్క ప్రయోజనాలు సేవలు వివరించి మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి అప్ ద్వారా 100,112 మరియు %ూూ% బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని ,మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ ఒక అయధం గా పనిచేస్తుంది అన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ విద్యార్థులు ఈ యొక్క ఫోన్లో డౌన్లోడ్, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ క్రమంలో ఆపదలో ఒంటరి మహిళలను శక్తి యాప్ ద్వారా ఏ విధంగా పోలీసులు భద్రత కల్పించారు అనే అంశంపై ఓ వీడియో రూపంలో అవగాహన కల్పించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలు భద్రత రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి పాఠశాల, కలశాల విద్యార్థులకు విస్తృత స్థాయిలో శక్తి బృందాలు వారి వారి పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలలో శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాధాన్యత శక్తి యాప్ ద్వారా అందించే సేవలు ఇతర ఇతర వివరాలు గురించి అవగాహన కల్పించారు.

# రైతుల సంక్షేమం కోసమే సీఎం చంద్రబాబు కృషి

## ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

## దేవరాపల్లిలో రైతులకు వరి విత్తనాలు పంపిణీ



**దేవరాపల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్:** రైతుల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం దేవరాపల్లి వ్యవసాయ కార్యాలయం వద్ద మండల వ్యవసాయాధికారి ఎల్.వై. కాంతమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నుముక, వారికోసం అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, అత్యుత్తమ ఫలితాల కోసం సమయానికి నాణ్యమైన విత్తనాలు పంపిణీ చాలా కీలకమని అన్నారు. ప్రస్తుతం వ్యవసాయ కార్యాలయంలో మేలు రకమైన 10 రకాల విత్తనాలు పంపిణీ చేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధం చేశారని అన్నారు. ప్రతి రైతు వ్యవసాయ అధికారులు సూచనలు సలహాలు పాటించి వ్యవసాయ శాఖ క్షేత్రంలో సిద్ధం కావాలని రైతులకు సూచించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇటీవల తల్లికి వందనం వారి అకౌంట్లో వేయడం జరిగిందని అన్నారు. త్వరలోనే రైతు భరోసా కింద రూ. 20వేల లను మూడు దఫాలుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, మండల టిడిపి అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ప్రధాన కార్యదర్శి దొగ్గ దేముడు నాయుడు, మాజీ ప్రధాన కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ, అనకాపల్లి పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా నానాజీ, టీడీపీ నాయకులు కొమర బాబురావు, కడిమి నాగేశ్వరరావు, రెడ్డి బలరాం, పెనగంటి సింహాచలం నాయుడు, మలిరెడ్డి రాజనాయుడు, చల్లా తాతయ్యలు, ఆవుగడ్డ కోటిపల్లి నాయుడు, సిరికి సన్యాసినాయుడు, ఏఈఓ కిరణ్ కుమార్, సత్యారావు సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన పీల సందీప్



**అచ్యుతాపురం, జూన్ 17, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం నిర్వహిస్తున్న భారీ యోగ సముదాయాన్ని ఏర్పాట్లను పరిశీలంచటానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని అలాగే రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ని మర్యాదపూర్వకంగా కలిసిన అచ్యుతాపురం మండల జనసేన పార్టీ యువనాయకులు , సూపర్ ఎంపీటీసీ పీలా సందీప్ ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు

# బీసీ జనార్దన్ రెడ్డిని కలిసిన ప్రగడ నాగేశ్వరరావు



**అచ్యుతాపురం, జూన్ 17, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డిని విశాఖపట్నంలో రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి, రాష్ట్రంలో జరుగుతున్న రహదారులు నిర్మాణాలపై చర్చించడం జరిగింది.

# జగన్ పాలనకు చంద్రబాబు పాలనకు మధ్య తేడాను పుస్తకం రూపంలో ఆవిష్కరించిన

## మండల పార్టీ అధ్యక్షులు దేశం శెట్టి శంకర్రావు



**అచ్యుతాపురం, జూన్ 17, మేజర్‌న్యూస్:** మంగళవారం అనగా ఈరోజు అచ్యుతాపురం పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం మండలం పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకర్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 నుండి 2020 వరకు జగనన్న అంటే నమ్మకం అని 2024 నుండి 2025 వరకు చంద్రబాబు అంటే మోసమని జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో శాంతి సురక్షిత పటిష్టంగా లాండ్ ఆర్డర్ నిబద్ధత సంకల్పం సంక్షేమం సమగ్ర అభివృద్ధి అధికార వికేంద్రీకరణ గ్రామ స్వరాజ్యం ఇంటిఇంటికి సేవలు పారదర్శకత వినూత్నాత విప్లవాత్మక విద్య వైద్యం వ్యవసాయం మహిళా అభ్యుదయం సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని కానీ చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన ఈ సంవత్సరకాలంలో కేవలం రెడ్బుక్ రాజ్యాంగాన్ని మాత్రమే నడిపిస్తున్నారని ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ, దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ ఇచ్చిన హామీలను తుంగలు తొక్కుతూ పరిపాలన సాగిస్తున్నారని అన్నారు ఇకనైనా ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన వారిపై అణిచివేత ధోరణి మానుకోవాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు చంద్రబాబునాయుడు పరిపాలనకు మధ్య తేడాను పుస్తకం రూపంలో వివరిస్తూ ఆవిష్కరించడమైనది రెండు రోజుల క్రితం ఒక ప్రముఖ పత్రిక లో ఎలమంచిలి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున వలసలు అని వార్త ప్రచురించడమైనది దీనిపై స్పందిస్తూ రాజకీయాల్లో వలసలనేవి సర్వసాధారణమని కొంతమంది వ్యక్తులు తమ స్వలాభం కోసం స్వార్ధ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతూ ఉంటారని 2019 ఎన్నికల అనంతరం ఈ నియోజకవర్గంలో జనసేన తెలుగుదేశం పార్టీల నుండి పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు జరిగాయని గతాన్ని గుర్తు చేసుకోవాలని మరో సంవత్సరకాలం తర్వాత నుండి కూటమి పార్టీల నుండి మళ్లీ పెద్ద ఎత్తున వలసలు వైసీపీలోకి జరుగుతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోన సంధ్యా బుజ్జి , జడ్పిటిసి లాల రాంబాబు కో జెడ్పిటిసి నల్మాల కుమార్, హరిపాలెం సర్పంచ్ మారిశెట్టి సూర్యనారాయణ అచ్యుతాపురం సర్పంచ్ విమలా వెంకీ నాయుడు , మోసయ్యపేట సర్పంచ్ పంచదారల పైడ్రాజు, ఖాజీపాల్ సర్పంచ్ పేలా నర్సింగరావు, జగ్గన్నపేట సర్పంచ్ కృష్ణ,వైస్ ఎంపీపీ వాసుపల్లి శ్రీనివాస్ నియోజవర్గ యువజన విభాగ అధ్యక్షులు సియాద్రి బుజ్జి, మండలం యువజన విభాగం అధ్యక్షులు గంగులీ, అచ్చుతాపురం గ్రామ అధ్యక్షులు పంచదారల రవి, పూడిమడక యువ నాయకులు ఉమ్మడి జగన్ మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పరదేశమ్మ అమ్మవారి పండగ



**అచ్యుతాపురం, జూన్ 17, మేజర్‌న్యూస్:** మండలంలో ఎర్రవరం గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ శ్రీ పరదేశమ్మ అమ్మవారి పండగను ఉత్సవ కమిటీ ఘనంగా మంగళవారం నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి లక్ష్మి రాము, కొల్లాటి చిన్నారావు, నర్మాల వెంకటరమణ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా విద్యా మిత్ర కిట్లు పంపిణీ



**దేవరాపల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్:** మండలంలోని తెనుగుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు డా.సర్వేపల్లి రాధాక్రిష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్ లను పాఠశాల విద్యాకమిటీ చైర్ పర్సన్ అల్లం కాసులమ్మ చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేసారు. నూతనంగా వచ్చిన ప్రధానోపాధ్యాయులు డిఎస్ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో తో చదువుకొని మంచి మార్కులతో ఉత్తర్ణులై ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాటిపాం పెదనాయుడు, మాజీ ఎంపీటీసీ పెంటకోట అప్పలనాయుడు, ఆంగ్ల ఉపాధ్యాయుడు పెద్దాడ వెంకట రమణ, ఉపాద్యాయ సిబ్బంది విద్యార్థుల తల్లి దండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. బి. కింతాడలో విద్యార్థులకు యూనిఫాం పాఠ్యపుస్తకాలు పంపిణీ : మండలంలోని బోయిలకింతాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్థానిక సర్పంచ్ బూరె బాబురావు చేతుల మీదుగా యూనిఫామ్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బర్నికాల రత్నం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్లె సత్యనారాయణ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సంపదను కబళిస్తున్న కాలుష్యం



**అచ్యుతాపురం, జూన్ 17, మేజర్‌న్యూస్:** మండలంలో పోడుమలకు గ్రామంలో లక్షలాది చేపలు ముత్యమాత ఫార్మా కంపెనీలో యద్ద రసాయనాలు సముద్రంలోకి విడిచిపెట్టడంతో చేపలు మృతి తీరం వెంబడి మృతిచెందిన లక్షలాది చేపలు బుట్టలుగా దశమిస్తున్న వైనం తరచూ చేపలు చనిపోవడంతో మత్స్యకారులు ఆవేదన వేలది మంది మత్స్యకారులు ఇప్పటి జీవనం సాగిస్తుంటారు మత్స్య సంపద మృతికి కారణమైన ఫార్మా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు డిమాండ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఏపీఐఐసీ అధికారులకు విన్నవించుకున్న ఫలితం శూన్యం అంటున్న మత్స్యకారులు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించే మత్స్యకారులు జీవనోపాధిని కాపాడుతారని మత్స్యకార సంఘాలు కోరుకుంటున్నాయి ఉమ్మడి జగన్ పొల్యూషన్ బోర్డుపై ఈ విషయంపై చర్చించారు అయినా ఫలితం శూన్యం ఈ కార్యక్రమంలో దూడమసేను శ్రీను మల్లికార్జున పోలయ్య జగదీష్ వాసు బాబు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి బుధవారమూ ఎలమంచిలిలో జనవాణి



**అచ్యుతాపురం, జూన్ 17, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ కేంద్రంలో ఇక ప్రతి బుధవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తెలిపారు. జిల్లా పరిషత్తు గెస్ట్ హౌస్లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఛాంబర్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇప్పటివరకు మండలాల వారీగా నిర్వహించే జనవాణి కార్యక్రమం, బుధవారం నుండి నియోజకవర్గ నాలుగు మండలాలకు ఎలమంచిలి కేంద్రంలోని నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ గమనించి తమ సమస్యలపై ఫిర్యాదులు ఇవ్వదలచిన వారు ఎలమంచిలి జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్లోని మ్మెల్యే ఛాంబర్కు రావాలని ఎమ్మెల్యే సుందరపు కోరారు.

## కొట్యాడ ఉన్నత పాఠశాలలో ఘనంగా యోగా డే



**లక్కవరపుకోట, జూన్ 17, మేజర్ న్యూస్:** కొట్టాడా ఉన్నత పాఠశాలలో మంగళవారం హెచ్ఎం జామి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు యోగా టీచర్ పర్యవేక్షణలో పలు యోగాసనాలు వేసారు ఈ సందర్భంగా హెచ్ఎం అప్పలనాయుడు మాట్లాడుతూ భారతదేశ ఒక సంస్కృతిలో పురాతనమైన యోగ విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందని యోగ విద్య ద్వారా శారీరక మానసిక ప్రశాంతతను దృఢత్వాన్ని పొందవచ్చని అప్పటి ఋషులు యోగులు తమ యోగాసనాలు ద్వారా నిరూపించారని ఎంతో గొప్ప విశిష్టత కలిగిన యోగ విద్యను మనం మరుగున పడవేశామని ఈ విద్య ను ఇప్పుడు అందరం అభ్యసించి ఆచరణలోకి తేవాలని తద్వారా మానసిక ఒత్తిడిని శారీరక వైఫల్యాలును జయించి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించేందుకు దోహదపడే ఈ విద్యను అందరూ ఆచరించాలని దృఢ సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ యోగా విద్యకు అధిక ప్రాధాన్యతిస్తున్నారని కనుక విద్యార్థి దశ నుంచి యోగవిద్యను అందరూ నేర్చుకుని ఆచరించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అందుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు



**చింతపల్లి, జూన్ 17, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం లోనే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు శర వేగంగా అందుతున్నాయని, జనసేన పార్టీ అల్లూరి జిల్లా ఉపాధ్య క్షుడు ఉల్లి సీతారాం అన్నారు. మండల కేంద్రంలో మంగళ వారం ఆ పార్టీ నాయకుడు వీరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో కోర్ కమిటీ ఏర్పాటు చేసేందు కు జన సైనికులతో ఆయన అత్యవసర సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ద్వారా పార్టీ శ్రేణులకు కేటాయించిన ఐడి కార్డులను పార్టీ శ్రేణులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం మాత్రమే పూర్తి అయిం దని, ఇప్పటికే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో తమ సర్కార్ ప్రజల మన్ననలు పొందిందన్నారు. తెదేపా అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో పార్టీల కతీతం గా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలా లు అందుతున్నా యన్నారు. ఇందులో భాగం గానే నేడు తల్లికి వందనం పేరిట అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి 13 వేల రూపాయలు తల్లుల బ్యాంకు ఖాతా లలో జమ చేయడం జరిగిందన్నారు. అదే క్రమంలో జన సేనాని పవన్ కళ్యాణ్ ముందు చూపుతో జారీచేసిన ఐడి కార్డుల వలన ఈ ప్రాంతం లో ప్రమాదవశాత్తు మరణించిన జన సైనికుని కుటుంబా నికి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఐదు లక్షల రూపా యల చెక్కు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇటు వంటి ఎన్నో మంచి కార్య క్రమాలతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభు త్వాన్ని ప్రజలు మరింతగా ఆదరించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణమూర్తి (పండు), అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నిర్మిస్తున్న రోడ్డు పనులు పరిశీలించిన రెవిన్యూ అధికారులు

### సూర్య న్యూస్‌కి స్పందన



**లక్కవరపుకోట, జూన్ 17, మేజర్ న్యూస్:** మండలంలోని మళ్ళి వీడుగ్రామ రెవెన్యూ లో సర్వే నెంబరు 255 లో 24 దళిత రైతులు ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న భూమి గుండా ఎటువంటి అనుమతులు లేకుండా మళ్ళి వీడు గ్రామం విశాఖ అరకు ప్రధాన రహదారి నుంచి గనివాడగ్రామం కి వెళ్లే మార్గాన్ని కలిపేందుకు ఎటువంటి గ్రాంట్ గాని అనుమతులు గాని లేకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంపై దళిత రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఆదివారం రోడ్డువద్ద నిరసన తెలియజేశారు ఈ నిరసన తెలియజేయడాన్ని సూర్య న్యూస్ లో సోమవారం ప్రచురించగా వార్తకు స్పందించిన రెవెన్యూ అధికారులు మంగళవారం నాడు రోడ్డు నిర్మిస్తున్న ప్రాంతానికి వెళ్లి రోడ్ నిర్మాణ పనులను పరిశీలించడంతోపాటు దళిత రైతులతో సమావేశం అయ్యి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కాటపల్లి శ్రీను ఇతర దళిత రైతులు ఈ భూమి 40 మీ ఏళ్లుగా దళిత పేద రైతులు సాగు చేసుకుంటూ వచ్చిన పల సాయాన్ని ఆసరాగా చేసుకుని జీవనం సాగిస్తున్నారని గతంలో అందరికీ పట్టాలు ఇవ్వడం జరిగిందని అనుకోకుండా జరిగిన అగ్నిప్రమాదం వల్ల కాలనీ మొత్తం కాలిపోయి పట్టాలు కూడా కాలిపోయాయని అధికారులు ఈ సమస్యను పరిశీలించి రోడ్ నిర్మాణ పనులు దళితులకు ఇచ్చిన భూమి గుండా వెళ్లకుండా ఆపడంతో పాటు పట్టాలు ఇచ్చేందుకు కృషి చేయాలని అక్కడికి వచ్చేసిన ఆర్ఐ సన్యాసిరావు వీఆర్వో పూర్ణిమకు విన్న వించారు మండల తాహసిల్దార్ వారి ఆదేశాల మేరకు తాము ఇక్కడికి వచ్చామని మొత్తం పరిశీలన చేసి ఉన్నత అధికారులకు రిపోర్ట్ ను సమర్పిస్తామని సమస్య పరిష్కారంకి కృషి చేస్తామని అన్నారు

## నేడు మండల సర్వసభ్య సమావేశం

### ఎక్కడి సమస్యలు అక్కడే

**రామభద్రపురం, జూన్ 17 (మేజర్ న్యూస్)** మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎం పీడీవో రత్నం తెలిపారు. ఈ సమావేశానికి మండలంలో ఉన్న అధికారులంతా పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు. మండలంలో ప్రతీ మూడు నెలలకు మండల సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని పలువురు వాపోతున్నారు. ముఖ్యంగా మండలం లో సాగునీటి సమస్యలపై ప్రతీ మండల సర్వసభ్య సమావేశంలో చర్చిస్తున్నప్పటికీ ఎటువంటి పరిష్కారం రావడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఏడొంపులగెడ్డ ద్వారా సాగునీరు అందుతుందని రైతులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్లోనైనా సాగునీరు అందించే విధంగా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే పెద్దగెడ్డ ద్వారా సాగునీరు ప్రతీఏటా రెండు మూడు గ్రామాలకే అందుతుంది తప్పా మండలంలో పూర్తి స్థాయిలో అందడం లేదని దీనిపై కూడా సభ్యులు ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఎటువంటి స్పందన లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలో ఉన్న సమస్యలపై దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలి



**బొబ్బిలి, జూన్ 17, మేజర్ న్యూస్:** అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలని కోరుతూ పట్టణం లోని పలు వార్డు లలో ర్యాలీ మంగళ వారం నిర్వహిం చారు. ఈ మేరకు అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు పిల్లల తల్లిదండ్రులు ర్యాలీలో పాల్గొన్నారు.

## మానాపురం దగ్గర కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణం చేపట్టాలి



**రామభద్రపురం, జూన్ 17 (మేజర్. న్యూస్)** మానాపురం దగ్గర కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణం చేయాలని ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఆశగా ఎదురుచూస్తున్నారని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతినాయుడు తెలిపారు. మండల పరిధిలోని బూసాయవలస గ్రామంలో మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ బ్రిటీషు కాలంలో నిర్మించిన డొంకినవలస, కోమటిపల్లి స్టేషన్ల వలన ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కిలోమీటర్ల మేరకు దూరం నడిచివెళ్లడమే కాకుండా ఎటువంటి బస్సు సౌకర్యం లేదని, దీనివలన ముఖ్యంగా పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ మేరకు విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడుకు వినతిపత్రం అందించారు. దీనిపై మంత్రి సాన ఎకూలంగా స్పందిస్తూ కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణంపై కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. అలాగే బూసాయవలస గ్రామంలో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని బూసాయవలస సర్పంచ్ ప్రతినిధి గంట సాయికుమార్ ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. హైవే రోడ్డు కావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే బూసాయవలస వద్ద బస్సు స్టాప్ నిర్మాణం కూడా చేపట్టాలని ఎంపీని కోరారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, జూన్ 17, మేజర్ న్యూస్ :** పార్వతీపురం చంద్రబాబునాయుడు ప్రభుత్వం పేదల పక్షపాతిగా చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర స్పష్టం చేశారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పార్వతీపురం మండలం పెద బొండపల్లికి చెందిన సామూ రౌతు నారాయణరావు కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కును అతని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర మంగళవారం టిడిపి పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టసుఖాలు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను అభివృద్ధిని చేసి చూపుతున్నారని వెల్లడించారు. బాధితులు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్టకాలంలో ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఎమ్మెల్యే విజయచంద్రకి ధన్యవాదాలు తెలియజేశారు. వారు చేసిన సాయం ఎప్పటికీ మరిచిపోలేమని పేర్కొన్నారు.

## ఏఎస్ఓగా ఉమామహేశ్వరరావు



**గరుగుబిల్లి, జూన్ 17,మేజర్ న్యూస్:** మండల తహసిల్దార్ కార్యాలయం సహాయ గణాంక అధికారిగా చుక్క ఉమామహేశ్వర రావు మంగళవారం బాధ్యతలు స్వీకరిం చారు.గతంలో మండల సహాయ గణాంకాధి కారిగా పనిచేసిన ఎస్ తౌడు బదిలీపై వెళ్లిన నేపథ్యం లో మక్కువ మండలం ఏఎస్ఓగా పనిచేస్తున్న ఉమామహేశ్వరరావును మండల సహాయ గణాంక అధి కారిగా ఉన్నతాధికారులు నియ మించారు. ఈసందర్భంగా ఏ ఎస్ ఓ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 2026 జనాభా లెక్కలు సేకరణకు సంబంధించి ఉన్నతాధికారుల సూచ నలు సలహాలు మేరకు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి




**మల్కాపురం, జూన్17, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక మల్కాపురంలోని సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ అవగాహన ర్యాలీలో ఆమె ముఖ్య వక్తగా ప్రసంగిస్తూ - జనాభా, విద్యుత్ వినియోగం, ప్లాస్టిక్ వినియోగం పెరగడం వల్ల, అపార్ట్మెంట్లు నిర్మించడం వల్ల,పారిశ్రామికీకరణ వల్ల పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా పెంచాలని, ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని కనీస స్థాయికి తగ్గించాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ అని చెరియన్ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ- సహజ వనరులను కాపాడాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ర్యాలీ మల్కాపురంలోని సెయింట్ జోసెఫ్స్ స్కూల్ నుండి జవహర్ నగర్ , ఉడా కాలనీల మీదుగా కోరమండల్ గేటు వద్ద గల పార్కుకు చేరుకుంది. దారి పొడవునా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై నినాదాలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు , విద్యార్థులు జాతీయ సేవా పథక కార్యకర్తలు, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు. ర్యాలీలో భాగంగా విద్యార్థులు సెయింట్ జోసెఫ్ స్కూల్ ప్రాంగణంలో మరియు సెయింట్ ఆన్స్ కాలేజీ ప్రాంగణంలోమొక్కలను నాటారు.

## విద్యా వ్యవస్థలో నూతన ఒరవడి

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర



**భీమునిపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** డా.బి.ఆర్. అంబేద్కర్ జి.వి.యం.సి ఉన్నత పాఠశాల, చిట్టివలస నందు ప్రధానోపాధ్యాయుడు వై. ఎస్.వి.వి.పి.డి. జె.స్వామి ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు డా.సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర స్టూడెంట్ కిట్ పాఠశాలలోని విద్యార్థులందరికీ స్థానిక విద్యావేత్తలు, నాయకులు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రుల ఆధ్వర్యంలో అందజేశారు. ఒక్కొక్క విద్యార్థికి బ్యాగు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, డిక్షనరీ, సంసిద్ధత పుస్తకాలు, యూనిఫామ్ (ఒక్కొక్కరికి మూడు జతలు) అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు స్వామి మాట్లాడుతూ విద్యార్థుల పాలిట కల్పవల్లి డా. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ని కొనియాడారు. ఒకటవ వార్డు పి. ఎ.సి.ఎస్ చైర్మన్ అక్కరమాని రామునాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న పథకాలను వినియోగించు కోవాలన్నారు. తెదేపా నాయకుడు కొప్పల రమేష్ మాట్లాడుతూ స్టూడెంట్ కిట్టు, తల్లికి వందనం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న వనరులని విద్యార్థులకు తెలియజేశారు. జనసేన పార్టీ నాయకులు పరిమి భువనేశ్వరి మాట్లాడుతూ ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్న ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఇప్పాక వరలక్ష్మి, వైస్ చైర్మన్ పొట్నూరు రూపవతి , స్థానిక నాయకులు ఒకటవ వార్డు టిడిపి అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు, ఒకటవ వార్డు టిడిపి నాయకులు పిట్టా సురేష్, పార్టీ సెక్రటరీ డి. వెంకటేష్, టిడిపి ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఎం.సుబ్బారావు ఉపాధ్యాయులు ఎస్.జగదీష్, కె.బలరాం, రెడ్డిపల్లి అప్పలరాజు, పి. సత్యలక్ష్మి, పి.ఈ.టి ఐ.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**ఆరిలోవ, జూన్ 17, మేజర్‌న్యూస్:** ఈనెల 21 ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 13వ వార్డు, ఆరిలోవ కాలనీ, లాస్ట్ బస్ స్టాప్ వద్ద ఉన్న కళ్యాణ మండపంలో సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, కూటమి నాయకులతో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెల్లా మాట్లాడుతూ జూన్ 21వ న ఆర్కే బీచ్ నుండి భీమిలి వరకు 28 కిలోమీటర్ల విస్తరణలో జరిగే యోగాడే లో వార్డు కు కేటాయించిన స్థలంలో వార్డు ప్రజలను తీసుకెళ్లే బాధ్యత వార్డు సచివాలయ సిబ్బంది ఆర్పీలు కూటమి నాయకులకు ఉందని తెలిపారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో 5 లక్షల మంది యోగా దినోత్సవం లో పాల్గొనడం జరుగుతుందని, యోగ డే ప్రపంచ రికార్డులో నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పోత్రకొండ ధర్మారావు యు సి డి సి ఓ అప్పలకొండ, సచివాలయం సిబ్బంది, ఆర్పీలు, వార్డు కార్యదర్శి సురేష్ క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు రమణి, కూటమి నాయకులు ఒడిసెల శ్రీను, అడ్డూరి వెంకటరమణ, జనసేన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేస్తేనే మై ఫెయిర్ హోటల్‌కు

## భూమి కేటాయింపుకు అనుమతిస్తాం

### అధికారుల ల్యాండ్ సర్వే అడ్డుకుంటాం - రైతులు



**భీమునిపట్నం, జూన్ 17, మేజర్‌న్యూస్:** భీమిలి మండలం, అన్నవరం పంచాయతీ 101/1 లో ప్రభుత్వం మై ఫెయిర్ స్టార్ హోటల్ కు భూమి కేటాయింపు అడ్డుకుంటామని ఫైలపేట రైతులు హెచ్చరించారు. 30 సంవత్సరాలుగా 101/1 లో 14 ఎకరాలు స్థలంలో జీవనం సాగిస్తున్న రైతులకు న్యాయం చేయకుండా రెవిన్యూ అధికారులు భూమిని మై ఫెయిర్ అప్పగించేందుకు సర్వే చేస్తుంటే రైతులు అద్దగించారు. 2006లో అప్పటి టి. డి. పి. ప్రభుత్వం సి. ఎన్. డి. పి. పథకంగా డ్వాక్రా మహిళలకు 14 ఎకరాలు 28 మహిళలకు ఒక్కొక్కరికి 50 సెంట్లు స్థలం సాగు చేసుకుని జీవించుటకు ప్రభుత్వం కేటాయించింది. దీనిలో మొక్కలు వేసుకుని రైతులు సాగిస్తున్నారు. అదే భూమిని ప్రభుత్వం మై ఫెయిర్ హోటల్ కు కేటాయించారు. భూమిలో జీవిస్తున్న రైతులకు నిబంధనలు ప్రకారం ఎకరానికి 20 సెంట్లు స్థలం అక్కడే కేటాయించి భూమిని స్వాదీనం చేసుకోవాలని రైతు పైలా రాములమ్మ చెప్పారు. రైతులకు న్యాయం చేయకుండా అధికారులు భూమిని స్వాధీనం చేసుకుంటే అడ్డుకుంటామని రైతు దువ్వ బంగారు తల్లి చెప్పారు. అధికారులు మూడు సెంట్లు భూమి ఇస్తామని చూస్తున్నారని, కేటాయించకుండా భూమిలో ఆర్టీవో, తాహశీల్దార్ సర్వే చేస్తున్నారని దానిని అడ్డుకుంటామని చెప్పారు. ముందు రైతులకు ఇవ్వవలసింది 20 సెంట్లు కేటాయించి సర్వే చేసుకోవాలని పైలా శ్రీనివాసరావు చెప్పారు. సర్వే నెం.101లో 200 ఎకరాలులో 100 ఎకరాలు ల్యాండ్ ఫ్లూలింగ్ చేసి ఎకరానికి 20 సెంట్లు కేటాయించిన పద్ధతిలో అదే సర్వే నెంబరు లో 28మంది రైతులకు న్యాయం చేయవలసిన అవసరం ఉందని శ్రీనివాస రావు చెప్పారు. సోమవారం రైతులు అధికారులు రాకుండా భూమిలో కాపు కాసారు. మాకు న్యాయం చేయాలని నినాదాలతో ఆందోళన చేశారు. శుక్రవారం రెవిన్యూ అధికారులు ప్రోక్ లైనర్, సిబ్బందితో భూమి స్వాధీనంకు వచ్చి, రైతులు తిరుగుబాటుతో వెనక్కి వెళ్లారు. సోమవారం అధికారులు వస్తారని మహిళ రైతులు భూమిలో కూర్చున్నారు. చేయకపోతే దేనికైనా సిద్ధమని రైతులు చెప్పారు.

## జూన్ 21న ప్రపంచం మొత్తం

# విశాఖ వైపు చూస్తుంది

యోగాంధ్రతో విశాఖకు అంతర్జాతీయ గుర్తింపు
- విశాఖ అంటే సీఎం చంద్రబాబు నాయుడుకి అమితమైన అభిమానం - యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములై విజయవంతం చేయాలి
- విశాఖ జిల్లా ఇన్ చార్జ్ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి - విశాఖ తూర్పు, దక్షిణ, ఉత్తర నియోజకవర్గాల్లో - యోగాంధ్ర అవగాహన సదస్సుల్లో పాల్గొన్న మంత్రి



**విశాఖ, జూన్ 17, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంతో విశాఖకు అంతర్జాతీయ గుర్తింపు దక్కుతుందని విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు విశాఖ తూర్పు, దక్షిణ, ఉత్తర నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో కలిసి యోగాంధ్ర అవగాహన సదస్సుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.... జూన్ 21 న ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోంది. యోగాంధ్ర కార్యక్రమంతో విశాఖకు అంతర్జాతీయ గుర్తింపు దక్కుతుంది. ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ రికార్డుల్లో ఎక్కి చరిత్రలో చిరస్థాయిగా నిలవనుంది. విశాఖ అంటే సీఎం చంద్రబాబు నాయుడుకి అమితమైన అభిమానం, హుద్ హుద్ సమయంలో బస్సులో ఉండి ఇక్కడే పరిస్థితులన్నీ చక్కదిద్దారు. విశాఖ కేంద్రంగా 8 జిల్లాలు ఎకనామిక్ జోన్ ఏర్పాటు చేసి విశాఖను మరో ముంబైగా మార్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళికలు రూపొందించారు. యోగాంధ్ర కార్యక్రమంతో విశాఖ ఖ్యాతి మరింత పెరగనుంది. యోగాంధ్ర కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం.ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు.

## రైతులకు అందుబాటులోకి వచ్చిన

# రైపినింగ్ ఛాంబర్!



**విశాఖ, జూన్ 17, మేజర్‌న్యూస్:** మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు తమ రైతుబజార్లోని పండ్లను మగ్గబెట్టే గోదాం రైపెనింగ్ ఛాంబర్ను రిపేర్ చేయించి రైతులకు అందుబాటులోకి తీసుకు వచ్చామని ఎంవిపి కాలని రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ వరహాలు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈరోజు నుండీ రైతు బజార్లోని రైతులందరూ దీనిని వినియోగించుకో వచ్చున్నారు. ఈరోజు దీనిలో 14 టన్నుల బరువు గల రిలయన్స్ అరటి పండ్లను మగ్గపెడుతున్నా రన్నారు. ఈ అరటి పండ్లు ఇథిలిన్ గ్యాస్ ద్వారా మగ్గ పెట్టడం జరుగుతుం దన్నారు. ఇథిలిన్ గ్యాస్ తో మగ్గ బెట్టిన పండ్లు తినడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు రావన్నారు.